


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**ముఖ్యమంత్రిని కలిసిన మండలి**

- తండ్రి శత జయంత్యుత్సవాలకు ఆహ్వానించిన బుద్ధప్రసాద్

2

# 150 బిలియన్ డాలర్ల లక్ష్యం!





- ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల సాధనకు ప్రణాళిక
- ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీకి మంత్రిమండలి ఆమోదం
- రూ.80వేల కోట్ల పెట్టుబడులకూ కేబినెట్ ఆమోద ముద్ర
- లక్షమందికి ఉద్యోగ, ఉపాధికి అవకాశాలు
- కీలక అంశాలను చర్చించి ఆమోదించిన మంత్రిమండలి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

2



## వెయ్యి కోట్లతో కొత్త రోడ్లు

- 2,000 కి.మీ.మేర నిర్మాణానికి ప్రతిపాదనలు
- రహదారుల మరమ్మతులకు మరో రూ.500 కోట్లు
- రోడ్ల స్థితిగతులపై 15 రోజుల్లో సమగ్ర నివేదిక
- వాహన రద్దీ తెలిసేలా ప్రతీ 50కి.మీ.కు సీసీ కెమేరాలు
- ఆర్ అండ్ బీ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

3



## క్వాంటం వ్యాలీలోకి క్యూపిఐఏఐ

- సంస్థ భాగస్వామ్యంపై సీఎం చంద్రబాబుతో భేటీ
- ప్రభుత్వ ప్రాధాన్యతలపై నాగేంద్ర నాగరాజన్‌కు సూచనలు
- వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలపై చర్చ

3

## 26నుంచి సీఎం సింగపూర్ పర్యటన

- పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు
- బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో పరిశ్రమలు తెచ్చేందుకు 6 రోజుల పర్యటన

3

మహిళల చెస్ ప్రపంచకప్

## ఫైనల్స్‌కు హంపి



బాటుమి (జార్జియా): ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ.. ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీ ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన లీ టింగ్జీ జీపై 5-3 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ఈ నెల 26 నుండి మొదలయ్యే ఫైనల్స్‌లో భారత్‌కే చెందిన దివ్య దేశముఖ్‌తో పోటీపడనుంది. ఇదిలా ఉండగా.. తాజా విజయంతో 2026లో నిర్వహించనున్న మహిళా క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌కు హంపి అర్హత సాధించింది.



మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కును..

## దేశానికే తలమానికంగా నిర్మించాలి

- టాప్-20 జ్యుయలరీ సంస్థలు యూనిట్లు స్థాపించేలా చర్యలు
- ప్రతిఏటా 4వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ
- అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్

4

## మన ఆక్వారంగానికి ప్రయోజనం

- భారత్, యూకే వాణిజ్య ఒప్పందంపై మంత్రి లోకేష్ హర్షం

## ఫ్లేవర్డ్ మిల్క్‌పై 5 శాతం జీఎస్టీ

*- హెరిటేజ్‌కి అనుకూలంగా సుప్రీం తీర్పు*

న్యూఢిల్లీ (చైతన్యరథం): ఫ్లేవర్డ్ మిల్క్‌పై 5 శాతం జీఎస్టీ ఖరారు చేస్తూ హెరిటేజ్ ఫుడ్స్‌కి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విషయంలో ఏపీ హైకోర్టుతోపాటు పలు రాష్ట్రాల హైకోర్టుల తీర్పులను సవాల్ చేస్తూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఫ్లేవర్డ్ మిల్క్‌పై 12శాతం జీఎస్టీ విధించడంపై హెరిటేజ్ ఫుడ్స్ గతంలో హైకోర్టును ఆశ్రయించింది. ఫ్లేవర్డ్ మిల్క్ కూడా పాలు, క్రీమ్ కేటగిరీలోకి వస్తుందని.. అందుకు 5 శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుందని ఈ ఏడాది జనవరి 29న ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుని కేంద్రం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ప్రసన్న బి. వరాలే ధర్మాసనం..ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. కేంద్రం ప్రతిపాదించిన 12 శాతానికి బదులుగా 5శాతం జీఎస్టీని ఖరారు చేస్తూ ఆదేశాలు జారీచేసింది.



# 150 బిలియన్ డాలర్ల లక్ష్యం!

అమరావతి (చైతన్య రథం): పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలసీలను రూపొందిస్తోందని సమాచార మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో అపారంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందన్నారు. ఇందులో భాగంగానే గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో –ఏపీ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0కు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. దీని ద్వారా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. "ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ ద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలు లబ్ధిపొందాయి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా.. ఏపీలో ప్రత్యేకమైన పాలసీ లేకపోవడంతో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందించింది. పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలూ ఆసక్తి చూపుతున్నాయి. విశాఖలో ఐటీ సేవల కోసం పలు కంపెనీల నుంచి ప్రతిపాదనలు ఇచ్చాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)కి వచ్చిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది" అని మంత్రి కొలుసు వివరించారు. విశాఖలో సిపి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని, మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం లక్ష్యాలను ప్రతిబింబించేలా గురువారంనాటి కేబినెట్ సమావేశం జరగిందని మంత్రి వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అంటూనే.. అదే కేబినెట్ సమావేశంలో ప్రస్ఫుటమైందన్నారు. నిర్ధిష్టమైన ఆలోచన, విజన్‌తో

- ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల సాధనకు ప్రణాళిక
- ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీకి మంత్రిమండలి ఆమోదం
- రూ.80వేల కోట్ల పెట్టుబడులకూ కేబినెట్ ఆమోద ముద్ర
- లక్షమందికి ఉద్యోగ, ఉపాధికి అవకాశాలు
- కీలక అంశాలను చర్చించి ఆమోదించిన మంత్రిమండలి
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



రాష్ట్ర భవిష్యత్తుకు పటిష్టమైన పునాధులు వేయాలనే లక్ష్యంతో ఈ–క్యాబినెట్ భేటీ జరిగిందన్నారు. ఈ కేబినెట్ సమావేశంలోనే దాదాపు రూ.80 వేల కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోద ముద్ర లభించిందన్నారు. ఈ నిర్ణయంతో 1.5 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశలు లభించనున్నట్టు మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో పెట్టుబడిదారులు అందరికీ అంతిమ గమ్యస్థానం ఆంధ్రప్రదేశ్ అయ్యేలా విధానాలు చేపట్టామని, అందుకనుగుణంగా వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనలకు మంత్రిమండలి సుదీర్ఘంగా చర్చించి ఆమోదించిందని మంత్రి కొలుసు వెల్లడించారు.

ఇదిలావుంటే –మంత్రి మండలి సమావేశంలో పలు కీలకాంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. ఏపీలో మొత్తం రూ.80వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం చంద్రబాబు మంత్రి మండలికి వెల్లడించారు. మంత్రిమండలి ఆమోదించిన సంస్థల వెంటబడి మరీ గ్రౌండ్‌చేయించాలని మంత్రులకు సూచించారు.ఐటీ,రెన్యువబుల్ ఎనర్జీ,ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లులేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలోనూ అందరికంటే ముందుండాలని.. దీనివల్ల రాష్ట్రానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మనం చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు.

గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకూ ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని చంద్రబాబు సూచించారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ వినా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.

2024నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపైనా కేబినెట్ చర్చించింది. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది. కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈసారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్.

లిక్కర్ కేసు, వైఎస్సార్‌సీ నేతలకు కౌంటర్లు, సుపరిపాలనపైనా తొలుత మంత్రివర్గం చర్చించింది. తర్వాత మొత్తం 42 అజెండా అంశాలపై చర్చ కొనసాగింది. ఎల్‌ఆర్‌ఎస్‌కు ఆమోదం తెలిపిన కేబినెట్, ఎస్‌ఐపీబీ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఆర్డీఏ ప్రతిపాదనకు ఆమోదం తెలపడంతోపాటు పలు సంస్థలకు భూకేటాయింపుపైనా కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్‌కూ కేబినెట్ ఆమోదం తెలిపింది. నవంబర్‌లో 8 క్యూ, బిట్ క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరించనున్నట్టు ఈసందర్భంగా మంత్రిమండలికి సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ టెక్నాలజీని దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఆవిష్కరిస్తున్నట్టు స్పష్టం చేశారు. వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది వేసిన క్వాంటం మిషన్‌కు సీఎం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## ముఖ్యమంత్రిని కలిసిన మండలి

### తండ్రి శత జయంత్యుత్సవాలకు ఆహ్వానించిన బుద్ధప్రసాద్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం కలిశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సీఎం ఛాంబరులో చంద్రబాబును కలిసి తన తండ్రి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు శత జయంత్యుత్సవాలు ఆగస్ట్ 4నుంచి ఏడాదిపాటు నిర్వహించనున్నట్టు తెలిపారు. విజయవాడలో జరిగే శత జయంతి సభకు హాజరవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు బుద్ధప్రసాదుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆర్ అండ్ బీ రహదారుల పరిస్థితిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సీఎం చంద్రబాబుకు వివరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# వెయ్యి కోట్లతో కొత్త రోడ్లు

- 2,000 కి.మీ. మేర నిర్మాణానికి ప్రతిపాదనలు
- రహదారుల మరమ్మతులకు మరో రూ.500 కోట్లు
- రోడ్ల స్థితిగతులపై 15 రోజుల్లో సమగ్ర నివేదిక
- వాహన రద్దీ తెలిసేలా ప్రతీ 50కి.మీ.కు సీసీ కెమేరాలు
- ఆర్ అండ్ బీ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని 2000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్నమిగిలిన రహదారులమరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లపాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్నిరోడ్లు మరమ్మతులు చేపట్టాలి? ఏవి కొత్తగా నిర్మించాలి? నిర్వహణకు ఏ రహదారు లివ్వాలి? అనే దానిపై 15రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్ల నిర్మాణం వల్ల ఆర్థికంగా భారం కావడంతోపాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని... అందుకే, రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరో వైపు ఇప్పటికే రాష్ట్రంలో 20వేలకి.మీ. మేర రహదారులను గుంతలులేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

### జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు

'జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులుండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్‌నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

### పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు

12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలుండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ.కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకూ ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీవున్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్ 1ఏ కింద..., 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ మేర ఫేజ్ 1 బీ కింద..., అలాగే, 20నుంచి 40 కి.మీ. మధ్యనున్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద... అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి–గాజువాక, గాజులమండ్యం–శ్రీసిటీ (సెజ్) రోడ్లు కూడా పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# క్వాంటం వ్యాలీలోకి క్యూపిఐఏఐ



- సంస్థ భాగస్వామ్యంపై సీఎం చంద్రబాబుతో భేటీ
- ప్రభుత్వ ప్రాధాన్యతలపై నాగేంద్ర నాగరాజన్‌కు సూచనలు
- వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలపై చర్చ

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకొచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజాప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీఎం పేర్కొన్నారు. దీనితోపాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్నీ ఏర్పాటు చేయా లని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు

రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపర్చేందుకు ఈ సాంకేతికత దోహదపడాలని సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రంలో నీటివనరుల సమర్థ నిర్వహణకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగుపర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్‌టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# 26నుంచి సీఎం సింగపూర్ పర్యటన

- పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు
- బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో పరిశ్రమలు తెచ్చేందుకు 6 రోజుల పర్యటన

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటించనున్నారు. ఈనెల 26నుంచి 31 వరకు ఆరు రోజులపాటు ఆయన ఆ దేశంలో పర్యటిస్తారు. దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామికవేత్తలతో భేటీలు నిర్వహించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం... రెండో విదేశీ పర్యటనగా సింగపూర్‌కు వెళు న్నార. బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీరప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి అంతర్జాతీయ పెట్టుబడిదారులకు వివరించనున్నారు. అలాగే పారిశ్రామికవేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. ఆరు రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఏపీలో పెట్టుబడులపై ఆయా దేశాలవారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ–4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సీఎం పారిశ్రామికవేత్తలను కోరనున్నారు.

### విశాఖ పెట్టుబడుల సదస్సు లక్ష్యంగా...

ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకుగానూ.. ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ అవుతారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

## మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కును..

# దేశానికే తలమానికంగా నిర్మించాలి

- టాప్-20 జ్యుయలరీ సంస్థలు యూనిట్లు స్థాపించేలా చర్యలు
- ప్రతిఏటా 4వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ
- అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): దేశంలో అత్యుత్తమ మోడల్‌లో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో గురువారం మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతోపాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజిజె) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈఓ గణేష్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ద్వారా ప్రతిఏటా 4వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలుగా ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ)ను కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలన్నారు. ఎంసీసీ ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్‌గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్‌మెంట్ చేపట్టాలని అన్నారు. మంగళగిరిలో ఇప్పటి వరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1170మంది యువకులు హాజరుకాగా, 453మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.రఘు, అసోసియేట్ డైరక్టర్ పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.



## మన ఆక్వారంగానికి ప్రయోజనం

### - భారత్, యూకే వాణిజ్య ఒప్పందంపై మంత్రి లోకేష్ హర్షం

అమరావతి (చైతన్యరథం): భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ) కుదరడంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. చరిత్ర కాలం నుండి కొనసాగుతున్న రెండు దేశాల సంబంధాల్లో ఇది మరో మైలురాయిగా అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్ నుండి యూకేకి ఎగుమతయ్యే 99 శాతం వస్తువులు, సరుకులకు పూర్తి పన్ను మినహాయింపు లభిస్తుందన్నారు. ఇది వాణిజ్య విలువలో దాదాపు 100 శాతం వరకు ఉంటుంది. దీనివల్ల భారత్, యూకే మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గణనీయంగా పెరుగుతుంది. ఈ ఒప్పందంతో ఆంధ్రప్రదేశ్ ఆక్వారంగం గణనీయమైన ప్రయోజనాలను పొందుతుంది. మన ఆక్వా ఉత్పత్తులకు యూకే మార్కెట్ అందుబాటులోకి వస్తుంది. ఈ చారిత్రక ఒప్పందం కుదిరేందుకు కారణమైన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున మంత్రి లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దొంగలు, క్రిమినల్స్ కంపెనీ వైసీపీ!

అవినీతి, అనైతికం, అక్రమార్జన వైసీపీ సంస్కృతి. దొంగలు, క్రిమినల్స్, తీవ్ర నేరాలు చేసినవారంతా వైసీపీలోనే ఉన్నారు. దొంగలు రాజ్యమేలితే ఎన్ని అనర్థాలు చోటుచేసుకొంటాయో, ప్రజాధనం ఏవిధంగా దోపిడీకి గురవుతుందో జగన్ హయాంలో జరిగిన మద్యం కుంభకోణమే పెద్ద ఉదాహరణ. సిట్ వెల్లడించిన వాస్తావాలు చూస్తుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. మద్యం మాఫియా వేలకోట్ల ప్రజాధనాన్ని ఏవిధంగా కొల్లగొట్టిందో చెప్పడానికి మద్యం కుంభకోణమే దుష్టాంతం. ఐదేళ్ల అడ్డగోలు పాలనలో ముఖ్యమంత్రి, ఆయన అనుచరులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసీపీ నాయకులు అడ్డూ అదుపూ లేకుండా అనేక మార్గాలలో ఎన్ని వేలకోట్లు కొల్లగొట్టారో ఏ ఆర్థిక నిపుణుడు నిగ్గుతేల్చగలడు? రాజ్యాంగ ప్రమాణాలకు పాతరేసి మద్యం, మైన్, శాండ్, గనులు, భూమాఫియా, మట్టి మాఫియా, అటవీ మాఫియా, వాగులు, వంకలు, కొండలు, చివరకు శ్మశానాలను సైతం వదలకుండా తిన్నవాడికి తిన్నంతగా తినిపించిన ఘనుడు జగన్‌రెడ్డి. అధికారాన్ని అవినీతి గనిగా మార్చారు. జగన్ పాలన అవినీతిపరులకు స్వర్గధామమైంది. లక్షల కోట్ల ప్రజాధనాన్ని బొక్కిన జగన్‌రెడ్డి ముఠాని చట్టబద్దంగా శిక్షించాలి. అక్రమమార్గంలో జగన్ ముఠా దోచుకొన్న వేలకోట్లను కూటమి ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలుచేసి మొత్తాన్ని ఖజానాకు చేర్చాలి. జగన్‌రెడ్డి ముఠా చేసిన దోపిడీ సొమ్మును కక్కిస్తే.. ఆంధ్రప్రదేశ్ మిగులు బడ్జెట్‌వున్న రాష్ట్రంగా మారుతుంది. పాలకులం కాదు, సేవకులమంటూ నంగనాచి తనాన్ని అభినయించి.. జగన్ చేసిందంతా అవినీతే! లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని, అమూల్యమైన జాతిసంపదను పెద్దఎత్తున లూటీ చేశారు. పంచభూతాలను దిగమింగిన ఘనులు వైసీపీ నాయకులు.

రాష్ట్రంలో జగన్ జమానాలో జరిగిన మద్యం కుంభకోణం దేశ చరిత్రలోనే అతి పెద్దది. అత్యధిక మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టిలరీలనుంచి నాటి ప్రభుత్వ పెద్దలు రూ.3,500 కోట్ల ముడుపులు దండుకున్నారని సిట్ ప్రాథమికంగా తేల్చింది. జగన్ హయాములో నాసిరకం మద్యం ధరలు ఏకంగా 43.7శాతం పెరిగాయి. విషతుల్యమైన బ్రాండ్లను జనంమీదకు వదలడంతో.. ఆరోగ్యం దెబ్బతిని వైద్య ఖర్చుల రూపేణా అభాగ్యులు నష్టపోయింది రూ.40వేల కోట్లని సమాచారం. ప్రభుత్వ మద్యం మాయల కారణంగా రూ.18 వేల కోట్లకుపైగా రాష్ట్రాదాయం కోల్పోయింది. మాజీ సీఎం జగన్‌రెడ్డికి అత్యంత సన్నిహితులైన వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి, జగన్ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ పి కృష్ణమోహన్ రెడ్డి, వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జగన్ సతీమణి భారతి తరపున ఆర్థిక వ్యవహారాలు చూసే భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ, నాటి ప్రభుత్వ పెద్దల తరపున ముడుపుల వసూళ్ల నెట్‌వర్క్ ద్వారా ఎప్పటికప్పుడు ఆ సొమ్మును జగన్‌కి చేర్చిన ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి, ఆయన అనుచరగణం సహా మొత్తం 12మంది కలిసి అతి పెద్ద భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. 2019లో వైకాపా అధికారంలోకి రాగానే ముడుపులు కొల్లగొట్టేందుకు, దోపిడీకి వీలుగా నూతన మద్యం విధానాన్ని రూపొందించి ప్రభుత్వ మద్యం దుకాణాలు ద్వారా మద్యం తయారీ, కొనుగోలు, సరఫరా, విక్రయాలన్నింటినీ వైకాపా ముఠా గుత్తాధిపత్యంలో పెట్టుకుంది. జే బ్రాండ్ల మూలధర ఆధారంగా ఒక్కో మద్యం కేసుకు రూ.150-600 చొప్పున ముడుపులుగా నిర్ణయించి, అవి చెప్పిన కంపెనీలకే అత్యధికంగా సరఫరా ఆర్డర్లు ఇచ్చింది. అందుకు నిరాకరించిన కంపెనీల బ్రాండ్లను మార్కెట్‌నుంచి తరిమేసారు. ఇలా ముడుపుల రూపంలోనే రూ.3,500 కోట్లకు పైగా కొల్లగొట్టింది. రూ.లక్ష కోట్లకు పైగా మద్యం విక్రయాలను నగదు రూపంలోనే చేపట్టింది. రికార్డుల్లో చూపించకుండా సుంకం చెల్లించని మద్యాన్ని అమ్మి ఆ సొమ్ము దోపిడీ చేసినట్టు సిట్ వెల్లడించింది.

జగన్‌రెడ్డిలో స్వార్థం, అత్యాశ పెరిగిపోయి నైతికత, విలువలు, మానవీయత కనుమరుగయ్యాయి. ఎలాగైనా సరే సంపాదించడమే జగన్‌రెడ్డికి ముఖ్యం. అత్యాశతో మంచిని, నైతికతను మరచి ఎలా దోపిడీకి పాల్పడ్డారో మద్యం కేసు విచారణలో సిట్ వెలుగులోకి తెచ్చిన సంఘటనలే సాక్ష్యాలు. సిట్ విచారణలో బయటపడిన భాగోతాలు చూసి జనానికి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. జె-ముఠా కొల్లగొట్టిన ప్రజాధనాన్ని స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనార్థం వినియోగించేందుకు వీలుగా రెవెన్యూ రికవరీ చట్టాన్ని కూటమి ప్రభుత్వం అమల్లోకి తేవాలి. దోపిడీ సొమ్మును ఖజానాకు చేర్చి.. ప్రజా సంక్షేమానికి వినియోగించాలి. శిక్షలు పడతాయన్న భయం లేకపోవడం వల్లే జగన్ ముఠా విశ్వరూపం చూపింది. మద్యం మాఫియాపట్ల కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. పేద ప్రజల ఆరోగ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను కకావికలం చేసిన వారిని ఉపేక్షించడం ఎంతమాత్రం మంచిది కాదు. తన దుష్పరిపాలనను మరిపించేందుకు పరామర్శల పేరిట శవరాజకీయాలు చేస్తున్నాడు జగన్. పొగాకు, మామిడి రైతులతో రాజకీయం చేసి లబ్ది పొందాలని చూశాడు. మద్యం కేసు సిట్ కట్టుకథేనని, ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని జగన్ ముఠా చెప్పడం.. నేరం నుంచి తప్పించుకునే ప్రయత్నమే. ఈ కుటిల యత్నాన్ని కూటమి ప్రభుత్వం తిప్పికొట్టక తప్పదు!

- నీరుకొండ ప్రసాద్

# మంత్రి నిమ్మల రామానాయుడుపై దాడి కేసు సీఐడీకి

- పాలకొల్లులో అప్పటి ఎమ్మెల్యే నిమ్మలపై మారణాయుధాలతో దాడి
- గత వైసీపీ ప్రభుత్వంలో కేసు నమోదు చేయని పోలీసులు
- నేడు లోతుగా దర్యాప్తునకు డీజీపీ ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి నిమ్మల రామానాయుడుపై జరిగిన దాడికి సంబంధించిన కేసును సీఐడీకి అప్పగించారు. పాలకొల్లు పట్టణంలో 2022లో నిమ్మలపై జరిగిన దాడి ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, వైసీపీ నేతల ప్రమేయంతో కేసు నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2022లో చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు. నర్సాపురం డీఎస్పీ విచారణ జరుపుతున్నారు. తాజాగా దీనిపై లోతుగా దర్యాప్తు జరిపేందుకు సీఐడీకి బదలాయిస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. దీని కోసం విజయవాడ సీఐడీ డీఎస్పీ మోహన్ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు.



ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే 2022లో వైసీపీ ప్రభుత్వంలో పాలకొల్లు పట్టణ టిడ్కో కాలనీ వద్ద గృహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అప్పటి మంత్రులు ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, అప్పటి నర్సాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద రాజు పాల్గొన్నారు. ప్రొటోకాల్ ప్రకారం నాటి అధికారిక ఇళ్ళ పంపిణీ సభకు స్థానిక శాసన సభ్యుడు డాక్టర్ నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించవలసి ఉంది. దీంతో అధికారుల పిలుపు మేరకు సభాకార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, అప్పటి ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ వేదిక పైకి వచ్చేందుకు ప్రయత్నించగా వైసీపీ నేతలు, కార్యకర్తలు అడ్డుకుని భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నిమ్మల రామానాయుడికి రక్షణగా నిలిచిన వారిపై కూడా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో వైసీపీ కార్యకర్తలు ఉపయోగించిన బటన్ నైఫ్‌ను అప్పట్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్, ఎస్పీ, కలెక్టర్, డీఐజీ, డీజీపీకి ఫిర్యాదులు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదు. ఎమ్మెల్యే రామానాయుడిపై దాడిని నిరసిస్తూ నాటి ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు సైతం డీజీపీకి ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి వైసీపీ ప్రభుత్వం, స్థానిక నాయకులు ఒత్తిడితో కేసు నమోదు చేయకపోగా, బాధితులపైనే ఎదురు కేసులు నమోదు చేసి, కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2022 సంవత్సరంలో జరిగిన దాడిపై, అప్పటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నర్సాపురం డీఎస్పీ వేద విచారణ చేపట్టారు. అప్పట్లో శాసనసభ్యులు నిమ్మల రామానాయుడుపై పథకం ప్రకారం కుట్రపూరిత దాడికి పాల్పడ్డారని, ఆసమయంలో దాడిచేసిన వ్యక్తులు మారణాయుధాలతో వచ్చారని విచారణలో తేలింది. దాడిని నిరోధించడానికి ప్రయత్నించిన వ్యక్తులపై కూడా భౌతిక దాడి చేసి, కులం పేరుతో దూషించారని, పోలీసు విచారణలో సాక్షులు తెలిపారు. కొంతమంది మారణాయుధాలతో నిమ్మల రామా నాయుడుపై దాడికి పాల్పడగా, తృటిలో తప్పించుకున్నారు. కాగా ఈ దాడి వెనుక బలమైన కుట్ర ఉన్నందున,కుట్రకోణంపై లోతైన దర్యాప్తు జరపాలని, సీఐడీ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీచేశారు.

# రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల నిర్మాణం వేగవంతం

- ఇంటిగ్రేటెడ్ సీబీజీ హబ్‌గా ఉమ్మడి ప్రకాశం
- రైతులకు మెరుగైన కౌలు, యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- రిలయన్స్ ప్రతినిధులతో మంత్రి సమీక్ష




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న కంప్రెస్ట్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా పనులను వేగవంతం చేయాలని రిలయన్స్ ప్రతినిధులను ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీలో భాగంగా సీబీజీ ప్లాంట్ల నిర్మాణాలు – ప్రాజెక్టులకు స్థలాల కేటాయింపు తదితర అంశాలపై గురువారం సచివాలయంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాను ఇంటిగ్రేటెడ్ సీబీజీ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. సీబీజీ ప్లాంట్లతో రైతులకు మెరుగైన కౌలు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు, ప్లాంట్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలోని వాయుమడుగు, పీసీ పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ప్లాంట్లను 26 మార్చి, 2026 నాటికి ప్రారంభం చాలి. రిలయన్స్ సీబీజీ ప్లాంట్ల నిర్మాణంపై ప్రతీ 15రోజులకు సమీక్ష నిర్వహి స్తాం. ప్లాంట్ల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష జరుగుతుంది. ఈ రెండు ప్లాంట్లు మాత్రమే కాకుండా జిల్లాలో మరిన్ని ప్లాంట్లు ఏర్పాటు చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. నిరుపయోగంగా ఉన్న భూములను వినియోగంలోకి తెస్తున్నాం. ప్రభుత్వ భూమికి ఎకరానికి రూ.15 వేలు, ప్రైవేట్ భూమికి రూ.31వేలు కౌలు చెల్లిస్తాం. ప్లాంట్ల ఏర్పాటు ద్వారా జిల్లాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి. తదుపరి దశలో నెల్లూరు జిల్లాలోని కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో కూడా ప్లాంట్లు ఏర్పాటవుతాయని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున భూముల కేటాయింపు, మౌలిక సదుపాయాల ఏర్పాటు, ఇతర సమస్యల పరిష్కారానికి సంబంధించి అవసరమైన సహాయం ప్రభుత్వం తరపు నుంచి అందుతుందని రిలయన్స్ ప్రతినిధులకు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ప్లాంట్ల ఏర్పాటుకు క్షేత్ర స్థాయిలో రిలయన్స్ ప్రతినిధులు కూడా సంబంధిత అధికారులతో కలిసి సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. సీబీజీ ప్లాంట్ల నిర్మాణంతో పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడమే కాక, గ్రామీణాభివృద్ధికి, యువత ఉపాధికి, పరిశ్రమల ప్రోత్సాహానికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో శ్రీసత్యసాయి, నంద్యాల, అనంతపురం జిల్లాల్లోనూ సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, నెడ్ క్యాప్ ఎండీ ఎం. కమలాకర్ బాబుతో పాటు రిలయన్స్ ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం

# మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు




అమరావతి (చైతన్యరథం): ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను ఆనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఇది ఆ తదుపరి 48 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా తీరాల వైపు కదులేందుకు అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు నమోదైయ్యేందుకు అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు.

పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు.

శనివారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆదివారం కూడా ఉత్తరాంధ్ర, కొన్ని జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి

### - మంత్రి సంధ్యారాణికి శాప్ ఛైర్మన్ వినతి



అమరావతి (చైతన్యరథం): గిరిజన ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని శాప్ ఛైర్మన్ రవినాయుడు కోరారు. సచివాలయంలో మంత్రి సంధ్యారాణిని గురువారం రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి, క్రీడా సదుపాయాల కల్పన, ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్, ట్రైబల్ స్పోర్ట్స్ హాస్టల్ ఏర్పాటుకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిధులను సమకూర్చి గిరిజన క్రీడాకారులకు మెరుగైన క్రీడాసదుపా యాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# నదులు అనుసంధానంతోనే
# రాష్ట్రం సస్యశ్యామలం

- కాటన్ మహాశయుడే ముఖ్యమంత్రి చంద్రబాబుకి స్ఫూర్తి
- వర్ధంతి కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల



విజయవాడ (చైతన్యరథం): జలవనరుల సద్వినియోగంతో ఏ ప్రాంతాన్నయినా సస్యశ్యామలం చేసి కరవు కాటకాలను పారదోలవచ్చని సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు నిరూపించారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశంసించారు. ఆయన స్ఫూర్తిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలో నదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని కరువు రహిత ప్రాంతంగా మార్చవచ్చని, ప్రతి ఎకరాకు నీరిచ్చి సిరిసంపదలు సృష్టించాలనే లక్ష్యంతో కార్యాచరణకు దిగినట్లు మంత్రి చెప్పారు. సచివాలయంలో గురువారం సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయుడి చిత్రపటానికి మంత్రి నిమ్మల రామానాయుడు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుడైనప్పటికీ ఆర్థర్ కాటన్ ఆనాడు ముందు చూపుతో ధవళేశ్వరం, కృష్ణా ఆనకట్టలతో పాటు ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో కాలువల నిర్మాణాలకు కృషి చేసిన మహనుభావుడని కొనియాడారు. అయితే ఇన్నేళ్ల సుదీర్ఘ ఇరిగేషన్ చరిత్రలో ఐదేళ్ల జగన్ పాలన మాయని మచ్చలా తయారయిందన్నారు. వైసీపీ పాలనలో ఇరిగేషన్ రంగానికి జరిగిన నష్టం అపారమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు ఇరిగేషన్ వనరులు విధ్వంసమయ్యాయన్న సంగతి తెలిస్తే కాటన్ దొర ఆత్మసైతం క్షోభిస్తుందన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరంలోనే పోలవరం ప్రాజెక్టుతో పాటు, ఇరిగేషన్ రంగాన్ని సీఎం చంద్రబాబు గాడిలో పెట్టారని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. కాటన్ మహాశయుడి స్ఫూర్తితో వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద జలాలను వాడుకునేలా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు చంద్రబాబు రూపకల్పన చేశారని మంత్రి చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు సాగు, తాగు నీరు అందించాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఇరిగేషన్ రంగానికి ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో పంట కాలవలు, డ్రైన్ల నిర్వహణ పనులకు రూ.700 కోట్లను కేటాయించి పొలాలకు సాగునీరు సక్రమంగా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు.

పల్లా భవనం కూల్చివేత ఘటన

## ఇద్దరు అధికారుల సస్పెన్షన్

విశాఖపట్నం (చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భవనం కూల్చివేత ఘటనలో ఇద్దరు అధికారులను మున్సిపల్‌శాఖ సస్పెండ్ చేసింది. ముగ్గురికి షోకాజ్ నోటీసు లు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021లో గాజువాకలో పల్లా శ్రీనివాసరావుకు చెందిన భవనాన్ని అధికారులు కూల్చివేశారు. అక్రమంగా కూల్చివేశారంటూ ఫిర్యాదు రావడంతో మున్సిపల్ శాఖ చర్యలు చేపట్టింది. ఆరో జోన్ అప్పటి టీపీఎస్ వరప్రసాద్, టీపీవో వినయ్ ప్రసాద్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, సిటీ ప్లానర్ ప్రభాకర్, జోనల్ కమిషనర్ శ్రీధర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## విజయవాడ సెంట్రల్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు 58వ డివిజన్‌లో 48, 44వ బూత్‌ల్లో సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు దేవతోటి నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కూర్మపు దుర్గారావు 57, 58 క్లస్టర్ ఇంచార్జ్ సర్వేపల్లి అమర్‌నాథ్ గౌడ్, యూనిట్ ఇంచార్జ్ నలమాటి కామేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షుడు పిరియా అనిల్ కుమార్, 48వ బూత్ ఇంచార్జ్ మొహమ్మద్ ఆఫ్రోజ్, 44వ బూత్ ఇంచార్జ్ మొహమ్మద్ యాకుబ్, తదితరులు పాల్గొన్నారు

## స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించాలి

- శాప్ ఛైర్మన్‌కు క్రీడాశాఖామంత్రి సూచన

అమరావతి (చైతన్యరథం): ఆగస్టు 29న నేషనల్ స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించాలని శాప్ ఛైర్మన్ రవినాయుడుని క్రీడాశాఖ మంత్రి ఎమ్.రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. ఏపీ సెక్రటేరియట్‌లో రాష్ట్ర క్రీడాశాఖ మంత్రిని గురువారం శాప్ ఛైర్మన్ రవినాయుడు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనలో చేపట్టిన క్రీడాభివృద్ధిని, విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అలాగే క్రీడల అభివృద్ధికి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు.



## అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో కీలక పరిణామాలు

- సిట్ అధికారుల దర్యాప్తు వేగవంతం
- 90 రోజుల్లో విచారణ పూర్తికి చర్యలు
- సప్లిమెంటరీ చార్జిషీట్ దిశగా అడుగులు




అమరావతి (చైతన్యరథం): కాకినాడ వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తు ప్రారంభమైంది. కేసు పూర్వాపరాలు తేల్చి బాధితులకు న్యాయం చేసే విషయంలో వేగంగా అడుగులు పడ్డాయి. 2022 మేలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును నాడు జగన్‌రెడ్డి వెనకేసుకొచ్చారు. ప్రభుత్వ ఒత్తిడితో కేసును నీరుగార్చారు. సుబ్రహ్మణ్యం హత్య, డెడ్ బాడీ డోర్ డెలివరీపై నాడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కేసు విషయంలో మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు న్యాయం చేస్తామని, నిందితులను శిక్షిస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగానే చర్యలు వేగవంతం చేసింది. కేసుపై లోతైన విచారణ చేయడంతో పాటు 90 రోజుల్లో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేయాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. ఇందులో భాగంగా విచారణ వేగవంతానికిప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఈ కేసులో న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావును న్యాయ సలహా దారుగా ప్రభుత్వం నియమించింది. గతంలో విచారణలో లోపాలను గుర్తించి 90 రోజుల్లో విచారణ పూర్తి చేసే దిశగా సిట్ చర్యలను వేగవంతం చేసింది. అనంతబాబుకు నాడు గన్‌మెన్లుగా ఉన్న వారిని విచారించింది. నాడు ఏం జరిగింది.. ఘటనలో ఎవరెవరు ఉన్నా రు అనే విషయాలపై అన్ని కోణాల్లో విచారణ జరిపింది. ఒక్కడే హత్య చేసి డెడ్ బాడీని తరలించే అవకాశం లేదని..ఇందుకు సహకరించిన వారు ఎవరనేది తేల్చే పనిలో పడ్డారు. కాగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చట్టబద్ధంగా బాధిత కుటుంబానికి అందాల్సిన పరిహారం, ఆర్థిక సాయం అందజేస్తోంది. ఎస్సీలపై జరిగిన నేరాల విషయంలో బాధిత కుటుంబాలకు ఇవ్వాల్సిన పింఛన్‌ను పెండింగ్‌తో సహా చెల్లిస్తుంది. సుబ్రహ్మణ్యం సోదరుడికి సోషల్ వెల్ఫేర్ శాఖలో ఉద్యోగం కూడా ఇచ్చింది. కుటుంబానికి మూడు సెంట్ల ఇంటి స్థలం, 2 ఎకరాల సాగు భూమి ఇచ్చేందుకు అంగీకరించింది.

# ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- పెట్టుబడులకు మూడు సంస్థల ఆసక్తి
- త్వరితగతిన అనుమతులు మంజూరు చేస్తాం
- ప్రతినిధులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హామీ

అమరావతి (చైతన్యరథం): రాబోయేరోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఏవి యేషన్ హబ్‌గా మారబోతుందని పెట్టుబడులు, మౌలిక సదుపా యాలు, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సచివాలయంలోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో మంత్రిని పలువురు పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తలు మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు సంస్థలు ఆసక్తి చూపుతూ మంత్రికి వివరిం చారు. దీర్ఘకాలిక వ్యూహాలతో కూడిన సమగ్ర నివేదికను మంత్రికి అందజేశారు. రాబోయేరోజుల్లో పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముం దుకు వస్తే ఆయా సంస్థల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గతేదాది కాలంలో విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడులకు సానుకూల వాతావ రణం ఏర్పడిందని.. దీంతో రాబోయే రోజుల్లో ఏపీ పెట్టుబడుల కు స్వర్గధామంగా మారబోతుందని తెలిపారు.



పెట్టుబడులకు ఆసక్తి చూపిన కంపెనీలు

స్కై బర్డ్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.600 కోట్లతో ఫుల్ ఫ్లైట్ సిమ్యులేషన్ సెంటర్ ఏర్పాటుకు ఆసక్తిని కనబరిచింది. రూ. 210 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎఫ్‌టీఓ అండ్ హెలి టాక్సీ సర్వీసెస్ సంస్థ ఆసక్తి చూపింది. ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనై జేషన్ ఏర్పాటుకు ఫెలిక్స్ ఏవియేషన్ అకాడమీ సుముఖత వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఔత్సాహిక యువతకు పైలెట్‌లుగా శిక్షణ ఇవ్వ డానికి ఆసక్తి వ్యక్తం చేసింది. ఇప్పటికే ఈ ప్లేన్ కంపెనీ, బ్లూజే ఏవియేషన్, మాగ్నమ్ వింగ్స్, సరళ ఏవియేషన్, గోల్డెన్ ఎప్యూ లెట్స్ ఏవియేషన్ అకాడమీ, హరిబన్ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమి టెడ్ వంటి ప్రముఖ ఈవీటోల్ సంస్థలు భారీఎత్తున పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరిచి కార్యాచరణ ప్రణాళికలు వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో 9 ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్ సంస్థలు, 2 ఫ్లైట్ మానుఫ్యాక్చరింగ్ కంపెనీలు, 5 ఈవీ టోల్స్ కంపెనీలు, 2 ఎమ్ఆర్ఓ, 3 సిమ్యులేషన్స్ సెంటర్లు రానున్నాయి.

**సుస్థిర ప్రభుత్వంతో పెట్టుబడులు సాధ్యం**

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్‌ను ఉపయోగించుకుంటూ పెట్టుబడులు, మౌలిక సదుపా యాల శాఖ మంత్రిగా పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు చేయడంతో పాటు, ఇన్వెస్టర్‌లకు తిరిగి రాష్ట్రంపై నమ్మకం కల్పిం చే ప్రయత్నం చేస్తున్నారు. ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం తో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. సుస్థిర కాలం ఇది కొనసాగాలంటే విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యం.

## ఎస్సీ హాస్టళ్లు, గురుకులాల్లో క్రీడలకు ప్రోత్సాహం

- విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తాం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): ఎస్సీ హాస్టళ్ల విద్యార్థులు, డా.బీఆర్ అంబేద్కర్ గురుకులాలవిద్యార్థుల్ని క్రీడల్లో ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి డోలాను శాప్ చైర్మన్ రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ హాస్టళ్లు, అంబేద్కర్ గురుకులాల్లో క్రీడా వసతుల కల్పనకు ఎస్సీ కాంపోనెంట్ నిధులు కేటాయించాలని మంత్రిని రవి నాయుడు కోరారు. దీనిపై మంత్రి స్వామి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ...మన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారికి ఆసక్తి ఉన్న రంగాన్ని గుర్తించి సానబెడితే అద్భుతంగా రాణిస్తారన్నారు. విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వారిని అన్ని విధాల ప్రోత్సహిస్తామన్నారు. దివ్యాంగ విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తమ వాటాగా నిధులు ఇస్తుందని ఆ నిధులను శాప్ ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు.

## బర్డ్ ఆసుపత్రిలో సర్జరీల వేగవంతం

**వెయిటింగ్ సమయం తగ్గింపునకు చర్యలు - టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

తిరుపతి (చైతన్యరథం): టీటీడీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రిలో సర్జరీల సమయాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వైద్యులకు సూచించారు. తిరుపతి పద్మావతి గెస్ట్‌హౌస్‌లోని సమావేశ మందిరంలో బర్డ్ ట్రస్ట్ నిర్వహణపై బుధవారం టీటీడీ ఈవో జె.శ్యామలరావుతో కలిసి టీటీడీ చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బర్డ్ ఆసుపత్రికి ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, గత కొంతకాలంగా బర్డ్ ఆసుపత్రి నిర్వీర్యం అయిందని, తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. బర్డ్‌లో వైద్యసేవలకు గ్రామీణ ప్రాంతాల రైతులకు, నిరుపేదలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సర్జరీలకు వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది, మందులు, పరికరాలను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. మోకాలి మార్పిడి, తదితర శస్త్రచికిత్సలకు ఉపయోగించే అవసరమైన విదేశీ పరికరాలను మరింత నాణ్యంగా ఉండే వాటిని ఎంపిక చేసుకుని భారతీయ ధరలకు అనుగుణంగా సేకరించాలని సూచించారు. ఈవో జె.శ్యామలరావు మాట్లాడుతూ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయంలో చిన్న పిల్లల హార్ట్ ఆపరేషన్లకు దాతలు విరాళం ఇచ్చే ఆపన్న హృదయ స్కీం ఉందని, అదేవిధంగా బర్డ్‌లో కూడా పేదవర్గాల వారికి సర్జరీలు చేసేందుకు దాతల నుంచి విరాళం సేకరించే అంశంపై టీటీడీ జేఈవో, ఎఫ్.ఏ అండ్ సీఏవో, బర్డ్ డైరెక్టర్ సంయుక్తంగా నివేదిక తయారుచేయాలని సూచించారు. బర్డ్ ఆసుపత్రిని అందరికీ అందుబాటులో ఉండేలా తయారు చేయాలన్నారు. అవసరమైన



అధునాతన పరికరాలను నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. ఈ సందర్భం గా డైరెక్టర్ జి.జగ దీశ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు సర్జరీలను తక్షణం చేస్తున్నామని, జాయింట్ రీప్లేస్‌మెంట్‌లకు ఏడాది సమయం పడుతుందని వివరించారు. బర్డ్ ఆసుపత్రి ప్రారంభం నుంచి నేటి వరకు చేపట్టిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, టి.జానకిదేవి, వర్చువల్ ద్వారా అదిత్ దేశాయ్, జేఈవో వి.వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై చర్చ

- రాజకీయ పార్టీలతో సీఈవో సమావేశం
- బీహార్ మోడల్‌లో ఓటర్ల సవరణ విఘాతం
- 2014 ఓటరు లిస్టు పరిగణలోకి తీసుకోవాలి
- ఎన్నికల అధికారులకు పార్టీల సూచనలు

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో జాతీయ, రాష్ట్రస్థాయి రాజకీయ పార్టీలతో ఓటరు జాబితా తయారీ, ఎన్నికల విధి విధానాలపై సలహాలు సూచనల కోసం గురువారం ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సమావేశం ఏర్పాటు చేశారు. టీడీపీ తరపున ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, ఏపీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సమావేశానికి వైసీపీ, వామపక్ష నాయకులు కూడా హాజరయ్యారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఓటర్ లిస్టు ఎస్ఐఆర్‌పై చర్చ జరిగింది. ఉమ్మడి ఏపీలో 2002లో ఈ ఎస్ఐఆర్ జరిగి ఓటర్ లిస్టులను ఖరారు చేశారు. ఈ ఎస్ఐఆర్‌ను అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాటానికి కేంద్ర ఎన్నికల కమిషన్ సిద్ధం అవుతోంది. అందుకు ఈ నెల 29న అన్ని రాష్ట్రాల సీఈఓలతో కేంద్ర ఎన్నికల కమిషన్ సమావేశం ఏర్పాటు చేసింది. హాజరైన పార్టీలు బీహార్ మోడల్ ఎస్ఐఆర్‌ను రాష్ట్రాల్లో అమలు చేస్తే ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా టీడీపీ తరపున ఈ ఎస్ఐఆర్‌ను 2002 నుంచి కాకుండా రాష్ట్ర విభజన సందర్భంగా 2014లో జరిగిన ఎన్నికల ఓటర్ లిస్టు ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. 2002ని ఎస్ఐఆర్‌కు పరిగణలోకి తీసుకుంటే ఉమ్మడి రాష్ట్రం లో, హైదరాబాద్ వలస వెళ్లిన ఆంధ్ర ప్రాంతం వారికి తిరిగి ఓటు పొందటం చాలా శ్రమతో కూడిన పని అవుతుంది. కాబట్టి విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఐఆర్‌ను అమలు చేసే పక్షంలో ఎన్నికల కమిషన్ తగు జాగ్రత్తలు తీసుకుని 2014 ఎన్నికల సంబంధించిన ఓటర్ లిస్టును పరిగణలోకి తీసుకోవాలని, అన్ని రాజకీయ పార్టీల సలహా సంప్రదింపుల్లో మాత్రమే అది జరగాలని కోరింది. ఈ అంశంతో పాటు బీఎల్ఏలకు గుర్తింపు కార్డు ఇచ్చి వారి బాధ్యతలపై మండల, నియోజకవర్గ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని కోరారు.

**ఇతర అంశాల్లో ప్రధానమైనవి :**

1. వీవీ ప్యాట్‌లో పార్టీ గుర్తింపు పెద్దదిగా చేసి..దానిని ఎక్కువ సేపు నిలపాలి.
2. చనిపోయిన వారి ఓట్లు తొలగించేందుకు బీఎల్ఓలకు స్థానిక సంస్థలతో సమన్వయం సూచించాలి.
3. ఒకే ఇంటి వారందరిని ఒక్కే పోలింగ్ కేంద్రంలో చేర్చాలి.. వివిధ పోలింగ్‌స్టేషన్‌లలో వారి పేర్లు రాకుండా నివారించాలి. ఈ విషయంలో 2024లో జరిగిన తప్పిదాలు మరలా రాకూడదు.
4. "జీరో డోర్ నంబర్" విధానాన్ని రద్దు చేసి తాత్కాలికంగా పక్కింటి డోర్ నెంబర్‌తో ఓటర్ చిరునామా గుర్తింపు విధానాన్ని అమలు చేస్తూ ఈ విషయంలో శాశ్వత పరిష్కారం చేయాలి.
5. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో సరైన సౌకర్యాల లేమితో ఎన్నికల సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ పాఠశా లలు, కళాశాలలు, బిల్డింగ్‌లు వినియోగించే ఏర్పాటు చేయాలి.
6. డూప్లికేట్ ఓట్లు తొలగించేందుకు రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. అలాగే సరిహద్దు జిల్లాలు అయిన చిత్తూరు, నెల్లూ రు, కర్నూలు వాసులు పక్క రాష్ట్రాల్లో ఉండే అవకాశం ఎక్కువగా ఉంది కాబట్టి అవసరమైతే పక్క రాష్ట్రాలను యూనిట్‌గా తీసుకుని ఒక్క వ్యక్తి దేశంలో ఒకే ఓటు విధానాన్ని అమలు చేయాలి.
7. ఈవీఎంలలో ఆటంకాలతో కోల్పోయిన సమయాన్ని పోలింగ్ ముగించే సమయానికి కలిపి ఓటర్లకు వెసులుబాటు కల్పించాలి.
8. బీఎల్ఏలకు శిక్షణ, గుర్తింపుకార్డులు జారీ చేయాలి.
9. ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిన యాప్‌ను ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేసే విధంగా అవకాశం ఇవ్వాలి.
10. 18 ఏళ్లు పూర్తయిన విద్యార్థుల ఓటు నమోదు–కాలేజీల ద్వారా అవగాహనకు చర్యలు చేపట్టాలి.
11. వీవీ ప్యాట్ చిట్టీలు కనీసం 50 శాతం లెక్కించాలి.
12. వృద్ధులు, దివ్యాంగులతో పాటు గర్భిణులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి.
13. ఓటర్ల సంఖ్యను బట్టి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.
14. గరిష్ఠంగా 900 ఓట్ల ప్రతి పోలింగ్ బూత్‌కు ప్రామాణికంగా తీసుకోవాలి.

# క్యాన్సర్ విస్తృతిపై ఎన్సీడీ 4.0 సర్వే

## 3.0లో వ్యాప్తి తక్కువగా ఉన్నట్లు వెల్లడి - మరోసారి సమగ్ర సర్వే చేయిస్తాం - వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి విస్తృతిపై మరింత సమగ్రంగా సర్వే చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. అసంక్రమిక వ్యాధుల వ్యాప్తిని అంచనా వేయడానికి చేపట్టిన ఎన్సీడీ 3.0 (నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) సర్వేలో వెల్లడైన ఫలితాలు, అనుభవాల నేపథ్యంలో క్యాన్సర్ వ్యాధి ప్రబలడంపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించి ఎన్సీడీ 4.0ను సెప్టెంబరు నుంచి చేపడతామని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎన్సీడీ 4.0 సర్వేను పటిష్టంగా నిర్వహించేందుకు సంబంధిత అధి కారులు, క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ కోసం చినకాకానిలోని హాయ్ ల్యాండ్‌లో జరుగుతున్న మూడురోజుల వర్క్ షాపులో భాగంగా గురువారం మంత్రి ప్రసంగించారు.



**ఎన్సీడీ 4.0 ఎందుకు?**

దేశవ్యాప్తంగా మరణాలకు నాలుగవ ప్రధాన కారణమైన క్యాన్సర్‌కు సంబంధించి ఎన్సీడీ 3.0లో రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాప్తికి సంబంధించి వెల్లడైన ఫలితాల్ని సమీక్షించాం. రాష్ట్రంలో క్యాన్సర్ తక్కువగా ఉన్నట్లు ఫలితాలొచ్చాయి. దీనికి కారణాలను సమగ్రం గా పరిశీలించి మరో సర్వే చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఎన్సీడీ 3.0లో భాగంగా 4.10 కోట్ల మందిని స్క్రీనింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, గతేడాది నవంబరు 14న ప్రారంభమైన సర్వేలో ఇప్పటివరకు దాదాపు 3 కోట్ల మందిని పరీక్షించినట్లు చెప్పారు. నోటి క్యాన్సర్‌కు సంబంధించి 2.90 కోట్ల మందిని, రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించి 2 కోట్ల మందిని, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌కు సంబంధించి 2 కోట్ల మందిని స్క్రీనింగ్ చేశామని వెల్లడించారు. ఈ స్క్రీనింగ్ ఫలితాల మేరకు ఈ మూడురకాల క్యాన్సర్లు స్క్రీనింగ్ చేసిన వారిలో దాదాపు 0.35 శాతం మేరకే వ్యాధి నిర్ధారణ అయినట్లు వెల్లడైందని, ఈ ఫలితాలు దేశవ్యాప్తంగా క్యాన్సర్ ఉధృతితో పోల్చినప్పుడు బాగా తక్కువగా ఉన్నట్లు తెలిసిందని అన్నారు. ఈ ఫలితాలకు క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో తగు మేరకు అవగాహన లేకపోవ డం, క్షేత్ర స్థాయిలో స్క్రీనింగ్ చేసే వారిలో నైపుణ్య లోపం, స్క్రీనింగ్ చేయడానికి రూపొందించిన సుదీర్ఘ ప్రశ్నావళి, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణైతే ఎదు రయ్యే సామాజిక అనుభవాలపై అపోహలు ప్రధాన కారణాలుగా తేలినట్లు వివరించారు. ఇప్పటివరకు నిర్దేశించుకున్న జనాభాలో 70 శాతానికి స్క్రీనింగ్ జరిపినట్లు చెప్పారు. క్షేత్రస్థాయి కార్యకర్తల మధ్య సరైన సమన్వయం లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవే క్షణా లోపం కూడా తక్కువ స్థాయిలో క్యాన్సర్ వ్యాధిని సూచించ డానికి కారణాలని తెలిపారు.

**అసంక్రమిక వ్యాధుల నివారణ**

ఎన్సీడీ 3.0 సర్వేతో వ్యవస్థాగత పటిష్టత, లోపాలు, చేపట్టాల్సి న సంస్కరణల పట్ల అవగాహన కలిగింది. ఈ అనుభవాలు ఎన్సీడీ 4.0 సర్వేను లోపరహితంగా నిర్వహించడానికి దోహదం చేస్తాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ప్రధాన వ్యాధులు అనారోగ్య భారానికి కారణం కాగా అందులో ఆరు అసంక్రమిక వ్యాధులు. వాటిని అరికట్టాల్సిన ఆవశ్యకత ఉందని వ్యాఖ్యానించారు. అసం క్రమిక వ్యాధుల భారం జాతీయస్థాయిలో 58 శాతం కాగా, రాష్ట్రంలో 63 శాతంగా ఉంది. ఈ వ్యాధులు జాతీయ స్థాయిలో 65 శాతం మరణాలకు దారితీస్తుండగా రాష్ట్రంలో ఇది 68 శాతం గా ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

**స్వానుభవంతో చర్యలు**

క్యాన్సర్ వ్యాధి కారణంగా తల్లిని, తోబుట్టువును కోల్పోయిన తనకు ఈ వ్యాధి విషమ పరిణామాల పట్ల పూర్తి అవగాహన ఉంది. అటువంటి స్వానుభవంతో ఈ వ్యాధిని అరికట్టడానికి తాను శాయశక్తులా పనిచేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఏడాదీ దాదాపు 75,000 కొత్త క్యాన్సర్ కేసులు వెల్లడవుతున్నాయని, సాలీనా 30,000 మంది మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ 70 శాతం స్క్రీనింగ్ లక్ష్యాన్ని చేరుకున్న ఎన్సీడీ 3.0ని ఈ సంవత్సరం ఆగస్టు వరకు కొనసాగిస్తామని, సెప్టెంబరు నుంచి ఎన్సీడీ 4.0ను పక్కా ప్రణాళికలతో సర్వే చేపడతామని మంత్రి వెల్లడించారు.

# బీసీ హాస్టళ్లలో క్రీడలకు ప్రోత్సాహం

## - రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

అమరావతి (చైతన్యరథం): క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడావసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనపై ఇరువురు చర్చించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులకు, ఇంటికి దూరంగా ఉండే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అదే సమయంలో క్రీడల్లో సత్తా చాటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో, బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇప్పటికే స్పోర్ట్స్ కిట్లు విరివిగా అందజేస్తూ, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామ న్నారు. ఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నార న్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, క్రీడల్లోనూ



రాణిస్తున్నారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు శాప్ కూడా సహకారమందిస్తే, దేశం గర్వించే క్రీడాకారులను అందించే అవకాశం కలుగుతుందన్నారు. ఇండోర్, అవుట్ డోర్ స్పోర్ట్స్ కిట్లు అందజేయాలన్నారు.

శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే బీసీ హాస్టల్ విద్యార్థులకు శాప్ తరఫున అండగా నిలుస్తామన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లల్లో క్రీడల అభివృద్ధికి తమవంతు సాయమందిస్తామన్నారు. అంతకుముందు మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూల్స్ కార్యదర్శి మాధవీలత, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట

- మోసాలపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు
- సైబర్ సెక్యూరిటీ శిక్షణతో ఐటీలో అవకాశాలు
- టెక్నాలజీ సర్వీసులను మరింత చేరువ చేస్తాం
- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ




విజయవాడ (చైతన్యరథం): సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెలిపారు. విజయవాడ ఆర్ అండ్‌బీ బిల్డింగ్‌లోని ఏపీటీఎస్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 24 గంటలూ ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఏపీటీఎస్ కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోసపోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తామన్నారు. సైబర్ నేరాలకు సాంకేతికతతో అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు, ఐటీ నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్‌ను నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి ఆరునెలల పాటు సైబర్ సెక్యూరిటీలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ కంపెనీల్లో అవకాశాలు ఉంటాయని తెలిపారు. సైబర్ నేరగాళ్లు డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్‌ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటున్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లు సైబర్ మోసాలపై చర్యలకు ఆదేశించా రన్నారు. 2013లో సైబర్ సెక్యూరిటీపై కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 2017 లో సైబర్ సెక్యూరిటీ పాలసీని తీసుకొచ్చింది. దానికి ఏపీటీఎస్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 2018లో ఏపీ సైబర్ సెక్యూరిటీ ఆపరేషనల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏపీటీఎస్ తన సైబర్ సెక్యూరిటీ ఆడిట్ సేవలను ప్రభుత్వ సెక్టార్‌లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్‌కు, దేశంలోని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తద్వారా ఏపీకి సైబర్ సెక్యూరిటీ ఆడిటింగ్ మీద వచ్చే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను సెక్యూర్డ్ డిజిటల్ ఫ్యూచర్‌గా నిర్మించడానికి యువతను నడిపించే లక్ష్యంగా ఏపీటీఎస్ పనిచేస్తుందని తెలిపారు.

# రోడ్డు కబ్జా చేసి చంపుతామంటున్నారు

## ప్రజావినతుల్లో బాధితురాలి ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన మాణిక్యరావు, వెంకటశివుడు





మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ అర్జీలు స్వీకరించారు. మామిడి విజయ లక్ష్మి, రవిచంద్రల అనుచరులు రోడ్డును కబ్జా చేసి తమ కుటుం బంపై దౌర్జన్యం చేస్తూ చంపాలని చూస్తున్నారని కాకినాడ జిల్లా తుని మండలం ఎస్.అన్నవరానికి చెందిన గొంప దుర్గ ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తమ ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు దోచుకెళ్లారని గుంటూరు జిల్లా పట్టాభిపురానికి చెందిన పోకల రమాదేవి తెలిపా రు. దొంగలను పట్టుకుని సొమ్మును రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

తన తండ్రి పులివెందులలో గతంలో స్థలాన్ని కొనుగోలు చేయగా దాన్ని కబ్జాదారులు ఆక్రమించారని కడప జిల్లా సింహాద్రిపురం గ్రామానికి చెందిన మహబూబ్ బాషా ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారుల నుంచి తమ స్థలాన్ని విడిపించాలని అభ్యర్థించారు.

## కిడ్నీ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



భీమిలి (చైతన్యరథం): కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేట గ్రామంలో ఎమ్మెల్యే గురువారం సందర్శించారు. 240 మంది జనాభా ఉన్న ఈ గ్రామంలో వైద్య సిబ్బంది 138 మంది నుంచి రక్త నమూనాలు సేకరించగా.. 50 మందిలో కిడ్నీ సంబంధిత వ్యాధి లక్షణాలు గుర్తించారు. వారికి కేజీహెచ్లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏ విధమైన వైద్య సాయమైనా అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కిడ్నీ సంబంధ సమస్యలు ఎందుకు వస్తున్నాయి? అనే విషయంపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. అన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

## ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత



మల్కాపురం (చైతన్యరథం): ప్రజా సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అద్భుతంగా ఉందని ప్రజలే చెబుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పి. గణబాబు అన్నారు. జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో గురువారం నిర్వహించిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వార్డులో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వం చేపట్టబోతున్న పథకాలను ఆయన వివరించారు. శరవేగంగా విశాఖ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని, మహిళా సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారని తెలిపారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ సూపరిపాలన ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు.

## పల్లెలు అభివృద్ధి బాటపట్టాయి : గౌతు



పలాస (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి బాట పట్టాయని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కేదారిపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వంలో పల్లెల్లో కనీసం రోడ్లు కూడా వేయలేక పోయారని, తమ ప్రభుత్వం పల్లెల రహదారులకు మహర్దశ కల్పించిందని తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవతో రైతన్నలను ఆదుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చౌదరి బాబ్జీ, పీరుకట్ల విఠల్, మల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



రంపచోడవరం (చైతన్యరథం): కూటమి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా ముందుకు దూసుకుపోతుందని, వైసీపీ ఐదేళ్ల పీడకల లాంటి పాలనను చూసిన ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి వ్యాఖ్యానించారు. గురువారం నియోజకవర్గం, దేవీపట్నం మండలంలోని శరభవరం, దేవారం గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి పార్టీల నాయకులతో పాటు మహిళలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. రాబోయే కాలంలో ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ... రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించి, అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం మరింత సుపరిపాలన అందిస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న తెలుగుదేశంపార్టీకి చెందిన కార్యకర్తల ఇంటికి వెళ్ళి పరామర్శించి, కుటుంబసభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవిపట్నం మండల ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే పల్లెల అభివృద్ధి



పామర్రు నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న వర్ల కుమార్ రాజా



మోపిదేవి మండలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



మంగళగిరిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్సీ పంచుమర్తి



గోపాలపురం నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



అంకవరం పంచాయతీలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తోయక



కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే గంటా



పెదకూరపాడులో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే భాష్యం



సర్వేపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సోమిరెడ్డి తనయుడు, కోడలు శృతి



అనకాపల్లిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ నేత



గిద్దలూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



రాజమహేంద్రవరంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు



సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నేతలు



ఏలూరులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి



కోవూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



వేమూరులో నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో తొలిఅడుగు కార్యక్రమం



మైదుకూరులో ఎమ్మెల్యే పుట్టా తొలి అడుగు కార్యక్రమంపై అవగాహన



రాయదుర్గంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలవ

# ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాం

**●మంత్రి సత్యకుమార్ సహకారంతో కొత్త బ్లాక్ ప్రారంభించనున్నాం**

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ప్రభుత్వం జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరిచి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. గతంలో రోజువారీ 600నుంచి 700మంది అవుట్ పేషేంట్స్ ఉంటె, ఇప్పుడు 1700 నుంచి 1800మంది రావడమే ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్‌ని గురువారం ఎమ్మెల్యే వాసు సందర్శించి, ఆసుపత్రిలో రోగుల పరిస్థితిని తెలుసుకుని, వారికి అందుతున్న వైద్యం, సౌకర్యాలను సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ... ఆసుపత్రిలో అవుట్ పేషేంట్ల సంఖ్య గణనీయంగా పెరగడానికి ఇక్కడ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు సిబ్బంది పనితనం, డాక్టర్ల కృషి, కారణమని తెలిపారు. పేషేంట్లను డాక్టర్లు సక్రమంగా చూడడంతో పాటు అందుబాటులో లేని మందులను కూడా రప్పించి రోగులకు అందిస్తున్నారని, ఇంకా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే వాసు అన్నారు. అసెంబ్లీలో తాను లేవనెత్తిన ప్రశ్న కారణంగా నోడల్ ఆఫీసర్ వచ్చారని, ఆయన ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని అన్నారు. మొత్తం మీద అందరి సమిష్టి కృషి కారణంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే, మెరుగైన వైద్యం అందుతుందన్న నమ్మకం కల్గించగలిగామని ఆయన తెలిపారు. ఆసుపత్రి దగ్గర ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌లో మంచి సేవలు పొందుతున్నామని పేషెంట్స్‌తో పాటు వారి కూడా వచ్చే సేవకులు కూడా ఆనందంగా చెబుతూ అన్న క్యాంటీన్ పెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నారని ఎమ్మెల్యే వాసు చెప్పారు.

ఎన్ఐసి, డెర్మటాలజీ, వివిధ విభాగాలకు కూటమి అధికారంలోకి వచ్చాక 100పడకలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఎక్విప్ మెంట్ కూడా సిద్ధంగా ఉందని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ దృష్టికి ఏ సమస్య తీసుకెళ్లినా పరిగణనలోకి తీసుకుని సహకరిస్తున్నారని, త్వరలోనే కొత్తబ్లాక్ కూడా ప్రారంభించుకోబోతున్నామని ఆయన వివరించారు. సిస్కార్ నిధుల నుంచి ఆర్వో ప్లాంట్, పేపర్ మిల్లు సహకారంతో రూ 80లక్షలతో ఒక డిపార్ట్‌మెంట్‌లో అవసరమైన పరికరాలు సమకూర్చుకున్నామని ఆయన తెలిపారు.

కేవలం ప్రభుత్వ ఆసుపత్రి మాత్రమే కాకుండా నగరంలోని 8 పబ్లిక్ హెల్త్ సెంటర్లను కూడా అడహాక్ కమిటీలను ఏర్పాటుచేసి పర్యవేక్షణ చేయిస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఫలితంగా ఒక పక్క ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ పేషేంట్స్ పెరగడమే కాకుండా పబ్లిక్ హెల్త్ సెంటర్లలో కూడా అవుట్ పేషేంట్స్ పెరిగారని ఆయన పేర్కొంటూ, ఇది నిజంగా ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల కూటమి ప్రభుత్వం కల్పించిన నమ్మకానికి నిదర్శనమని ఆనందం వ్యక్తంచేశారు.

# ఏపీని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా నడిపిస్తున్న సీఎం చంద్రబాబు

గల్ఫ్ / అమరావతి (చైతన్యరథం): "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికాభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. గత ఏడాదిలోనే రాష్ట్రానికి రూ.9.5 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రావడం ద్వారా 8.5 లక్షల ఉద్యోగావకాశాలు యువతకు లభించనున్నాయి. మొత్తం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా యువనేత నారా లోకేష్ అమెరికా, ముంబై, బెంగుళూరు వంటి ప్రాంతాల్లో పర్యటించి రాష్ట్ర పరిశ్రమల అనుకూల వాతావరణాన్ని ప్రపంచానికి వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (WEF) సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రభుత్వ ప్రతినిధుల బృందం పాల్గొని, గ్లోబల్ దిగ్గజ కంపెనీలతో సమావేశమై పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించారు. దీని ఫలితంగా పెట్టుబడులు ఇప్పుడు వరదలా రాష్ట్రంలో ప్రవహిస్తున్నాయి. విశాఖపట్నం నూతన ఐటీ & ఏఐ హబ్ టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ వంటి ప్రముఖ టెక్ కంపెనీలు విశాఖలో తమ కార్యకలాపాలు ప్రారంభించడంతో, ఈ నగరం ఐటీ & ఏఐ హబ్‌గా మారుతోంది. యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్& నిప్పాన్ స్టీల్ సంస్థను అనకాపల్లికు ఆహ్వానించడం ద్వారా 55 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.

**గ్రీన్ ఎనర్జీ హబ్:**

రాయలసీమలో పెట్టుబడుల పంట రాష్ట్రం గ్రీన్ & రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక పాలసీను ప్రకటించింది. ఇప్పటికే వచ్చిన పెట్టుబడులలో అధిక శాతం ఈ రంగాల్లోనే ఉండడం గమనార్హం. వీటిలో బహుళ సంస్థలు రాయలసీమను కేంద్రంగా చేసుకుని పరిశ్రమలు స్థాపించనున్నాయి.

**అమరావతిలో క్వాంటం వ్యాలీ...**

దేశానికి ఆదర్శంగా భవిష్యత్తు సాంకేతికతలలో ఒకటైన క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి అమరావతిలో "క్వాంటం వ్యాలీ" స్థాపనకు శ్రీకారం చుట్టారు. ఇందులో ఐబిఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు భాగస్వామ్యంగా ఉంటాయి. ఈ కేంద్రం పరిశోధన, డ్రగ్ డెవలప్మెంట్, ఫైనాన్షియల్ అనలిటిక్స్, ట్రేడింగ్ స్ట్రాటజీలు వంటి రంగాల్లో కీలక పాత్ర పోషించనుంది. ఈ నెల 26 నుండి నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సింగపూర్ పర్యటనకు వెళ్తున్నారు. ఇందులో పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచడం ప్రధాన అజెండా. గతంలో దావోస్‌లో పెట్టుబడుల వర్షం కురిపించిన నాయుడు కుటుంబం మరోసారి అదే ఆశాభావాన్ని ప్రజల్లో నింపుతోంది."



- గల్ఫ్ టీడీపీ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): ప్రస్తుతం కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు కొవ్వాడ కాలువ వరద నీటితో పొంగి ప్రవహిస్తుంది. కాలువ పరివాహ ప్రాంతాలైన చాగల్లు మండలంలో సుమారు వెయ్యి ఎకరాలకు పైగా వరి పంట నీట మునిగింది. గురువారం వర్షం కురుస్తున్నప్పటికి నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు చాగల్లు మండలంలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. మండలంలోని చాగల్లు, నెలటూరు, గౌరిపల్లి, మల్లవరం, చంద్రవరం, దారవరం, మార్కొండపాడు గ్రామాల్లో పలు ముంపు ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే విజ్జేశ్వరం లాకుల వద్ద నీటి విడుదల తగ్గించం జరిగిందన్నారు. మూడు మోటర్లు ఏర్పాటు చేసి వరద నీరు అప్పారావు చానల్లోకి వెళ్లే విధంగా వరద నీరు బయటకు తోడేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఇరిగేషన్ అధికారులతో సమీక్షించి కొవ్వాడ కాలువ ముంపునకు శాశ్వత పరిష్కారం కోసం' అంచనాలు తయారు చేసి నీటి పారుదలశాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి పత్రాలు అందించి ముంపు నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సర్ ఆర్థర్ కాటన్ సేవలు చిరస్మరణీయం



మోపిదేవి (చైతన్యరథం): సాగునీటి రంగానికి సర్ ఆర్థర్ కాటన్ చేసిన సేవలు చిరస్మరణీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం మోపిదేవి వార్పు వద్ద కాటన్ దొర వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నివాళులు అర్పించారు. నీటి పారుదల ఇంజనీరుగా లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చే ప్రాజెక్టులు నిర్మించి రైతులకు మేలు చేశారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్ రామ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో ఏపీకి విడుదలైన మార్జిన్ మనీ సబ్సిడీ రూ.614.56 కోట్లు

**●కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే వెల్లడి**

**●ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం**

ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): దేశ వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 2025 జనవరి 1 నుంచి జూలై 18వరకు 93,642 మంది దరఖాస్తు చేసుకోగా, ఏపీలో 7,536 మంది దరఖాస్తు చేసుకున్నట్లు లోక్‌సభలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావులు కలిపి అడిగిన ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్ రావు ఏపీలో ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ అమలు, నిర్వహణ, ఇతర వివరాలపై ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద గత ఐదు సంవత్సరాల్లో భారీ స్థాయిలో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించినట్లు కేంద్ర సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2020-21 నుంచి 2024-25 మధ్యకాలంలో 16,043 యూనిట్లు మంజూరు కావటంతో పాటు స్థాపించినట్లు పేర్కొన్నారు. తూర్పు గోదావరి, ప్రకాశం, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో అత్యధిక యూనిట్లు నెలకొల్పినట్లు తెలియజేశారు. దీనికి అనుగుణంగా, ప్రభుత్వం రూ.614.56 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీని విడుదల చేసిందన్నారు. గ్రామీణ, పట్టణ లబ్ధిదారులలో మహిళలు 9,196 మంది, పురుషులు 6,856 మంది, సామాజికవర్గాల పరంగా చూస్తే, అత్యధికంగా ఓబీసీలు 6,195 మంది వుండగా, వీరితో పాటుగా ఎస్టీలు, ఎస్సీలు, మైనార్టీలు లబ్ధిదారులుగా ఉన్నారని వివరించారు. ఆశావహ



జిల్లాలు, తీరప్రాంతాల్లో ఈపథకం విస్తరణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కడప, బాపట్ల జిల్లాల్లో అవగాహన శిబిరాలు, వ్యాపారాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు.. 2024 జనవరి నుండి దరఖాస్తులను 11 ప్రాంతీయ భాషల్లో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ అప్లికేషన్ పోర్టల్‌కి సంబంధించి ఎలాంటి సమస్యలు లేవని, పోర్టల్ యధావిధిగా పనిచేయటంతో పాటు, కొత్త దరఖాస్తులు స్వీకరిస్తోందని కేంద్ర సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే తెలిపారు.

# మరో 24 గంటల్లో అతి భారీ వర్షాలు

ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా జోరువర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం ఈ అల్పపీడనం పశ్చిమ ఒడిశా వైపు కదులుతుండగా.. ఉత్తరాంధ్ర జిల్లాల్లో రానున్న 24 గంటల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో అతి భారీ వర్షాలతో పాటు తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో విశాఖపట్నం, కళింగపట్నం, కాకినాడ ఓడరేవుల్లో 1వ నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసింది.

# జోరువానలోనూ ఉత్సాహంగా సుపరిపాలన

• గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే నసీర్, నగర మేయర్ కోవెలమూడి



గుంటూరు (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లో గురువారం జోరువానలోనూ సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. నగర మేయర్ కోవెలమూడి నానితో కలిసి తమ ఇంటి ముంగిటకు వచ్చిన ఎమ్మెల్యే నసీర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి తమ పరిపాలన ఏడాది ప్రోగ్రెస్ గురించి ఎమ్మెల్యే నసీర్ అడిగి తెలుసుకున్నారు. ఏడాది ప్రోగ్రెస్ సూపర్ సక్సెస్‌గా ఉందని ప్రజలు కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పింఛన్లు నాలుగు వేల రూపాయలు పెంచి ప్రతి నెలా ఇంటికే తీసుకొచ్చి అందిస్తున్నందుకు అవ్వతాతలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి వందల కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచబోతున్నామని తెలిపారు. దీని కోసం ప్రతి ఒక్కరూ మార్గదర్శకులను గుర్తించాలని పిలుపునిచ్చారు. ఏడాది పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని,

అన్ని రంగాల్లో పురోగతి సాధించామని చెప్పారు. విద్యా, వైద్య రంగాల్లో పురోగతి సాధించామని తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో గత ప్రభుత్వ వైఫల్యాలను అధిగమిస్తూ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇదే సమయంలో రోడ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపడుతున్నామని, అంతర్గత రోడ్లను సైతం సీసీ రోడ్లుగా మారుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర మేయర్ కోవెలమూడి నాని, క్లస్టర్ ఇంచార్జ్ మహంకాళి నరసింహారావు, గోళ్ళ ప్రభాకర్, కో క్లస్టర్ ఇంచార్జ్ వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల అభ్యున్నతికి లక్ష రూపాయల విరాళం ప్రకటించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి (చైతన్యరథం): పేద విద్యార్థుల పాఠశాల చదువుల కోసం స్కాలర్‌షిప్ నిధులుగా బ్రదర్ హుడ్ మ్యూచువల్ ఎయిడెడ్ అండ్ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ సొసైటీకి లక్ష రూపాయల విరాళాన్ని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు అమరావతిలోని సచివాలయం రవాణా శాఖ మంత్రి చాంబర్లో బ్రదర్ హుడ్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును మంత్రి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఏపీ నూర్ భాషా/ దూదేకుల ఆర్థిక సంస్థ నెలకొల్పడం హర్షణీయం : టీడీపీ నేత ఎస్పీ సాహెబ్



అమరావతి (చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అనే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని టీడీపీ హెచ్‌ఆర్‌డీ మెంబర్ ఎస్పీ సాహెబ్ వ్యాఖ్యానించారు. గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన 27వ క్యాబినెట్ సమావేశంలో కూటమి ప్రభుత్వం లక్ష్యాలను ప్రతిబింబించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా మైనారిటీలు అత్యంత వెనుకబడిన నూర్ భాషా/ దూదేకుల కులం వారికి ఈ క్యాబినెట్ సమావేశంలో పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఏపీ నూర్ భాషా/ దూదేకుల సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ స్థానంలో కొత్తగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఆర్థిక సంస్థను నెలకొల్పుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. టీడీపీతోనే దూదేకుల కులస్తులకు గతంలో న్యాయం జరిగిందని, ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వం నూర్ భాషా/ దూదేకులకు ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ కేటాయించటం చాలా ఆనందదాయకమని ఎస్పీ సాహెబ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్రంలోని నూర్ భాషా/ దూదేకుల సామాజిక వర్గానికి చెందిన వారంతా స్వాగతిస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించనున్నారని ఎస్పీ సాహెబ్ తెలిపారు.

# మంగళగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. టిప్పర్లబజార్‌కు చెందిన మునగాల విజయదుర్గకు రూ.50,250, శ్రీలక్ష్మీనరసింహాస్వామికాలనీకి చెందిన షేక్ బేగంకు రూ.55,000, వెజిటెబుల్ మార్కెట్‌కు ప్రాంతానికి చెందిన అకినపల్లి లవ్‌కుమార్‌కు రూ.22,700 విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ... సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అడిగిన వెంటనే సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు తేలు వెంకటేశ్వరరావు, 26వ వార్డు అధ్యక్షులు గంజి లక్ష్మయ్య, 27వ వార్డు అధ్యక్షులు పంచెటి మణికంఠ నాయకులు జగ్గారపు రాము, ఉద్దంటి గాంధీ, పొట్లబత్తుని లక్ష్మణ్ రావు, షేక్ షౌకత్, నక్కా బాల కోటేశ్వరరావు, పాలడుగు ఏసు, అందె వెంకటేశ్వరరావు, గుడిపూడి శివకృష్ణ, ఊట్ల శివనారాయణ, షేక్ సుభాని, కుర్నేళ్ల పూర్ణ, దోనేపూడి భాస్కర్, ఆకురాతి సత్యనారాయణ, బిట్రా నాగేశ్వరరావు, కాట్రు రవికుమార్, గాజుల వెంకటరమణరావు, రాయపాటి విజయ్ కుమార్, చింతక్రింది వెంకటేశ్వరరావు, పాగోలు జయప్రకాష్, నందూరి పండిత్ మణికంఠ, షేక్ అన్వార్, రామరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపల్లెన ప్రగతి చేసి చూపిస్తాం



ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు (చైతన్యరథం): ఏడాదిలో సాధించిన విజయాలు, సంక్షేమం, చేపట్టిన అభివృద్ధి పనులు ఇంటింటికీ వెళ్లి వివరించడమే కాదు. ఇంటింటికీ ఇవ్వాల్సిన సంక్షేమం, ఆ పల్లెలో చేయాల్సిన అభివృద్ధిపై ప్రణాళికలు తయారు చేయాలనే మహోన్నత ఆశయంతో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం మైలవరం నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతోంది. తాజాగా జి.కొండూరు మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు ద్వారా 'ఇంటింటా సంక్షేమం.. పల్లెపల్లెన ప్రగతి చేసి చూపిస్తాం' అంటూ ప్రధాన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ.. వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు వ్యాపార సంస్థలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికం లేని సమాజాన్ని రూపొందించావాలన్నదే పీ-4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని దీని కోసం వ్యాపారవేత్తలు, వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులు ముందుకు రావాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన క్యాంపు కార్యాలయంలో నగరంలో ఉన్న బిల్డర్స్, ఇంజినీర్స్, కళాశాల యజమానులు, పలురంగాల వ్యాపారవేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పేదల జీవన ప్రమాణాలు పెంచాలనే సదుద్దేశ్యం దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీ-4 అనే కార్యక్రమం చేపట్టారని, దీనికి సమాజంలో ఉన్న ధనవంతులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం, ప్రైవేటుతో పాటు ప్రజలు భాగస్వాములై పేదరిక నిర్మూలన కోసం పనిచేయాల్సి ఉంటుందని, సంపదలో ఉన్నత స్థితిలో ఉన్న వారిలో 10% మంది... అట్టడుగున ఉన్న వారిలో 20% మంది పేదలను దత్తత తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా ఆర్థిక అసమానతలు రూపుమాపొచ్చని ప్రభుత్వం భావిస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇప్పటికే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 20వేల బంగారు కుటుంబాలను గుర్తించామని, ఈ కుటుంబాలను మార్గదర్శులుగా ఆదుకోవటానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరినట్లు, పలు కుటుంబాలకు మార్గదర్శులుగా మారటానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, యాగంటి దుర్గారావు, గుమ్మడి హరిబాబు, అంకారావు, నాగ వంశీ, డి.యస్.ఆర్, మాస్టర్‌మైండ్స్ మోహన్, సరిపూడి అనిల్, పెరుమాళ్ళు మలినేని ఇంజనీరింగ్ కాలేజీ ప్రతినిధులు, బంగారూ బాబు, బొమ్మిడాల రామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు చీఫ్ విప్ ఆఫీసులో ప్రజాదర్బార్

వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్‌కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవిని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

## దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు పునః ప్రారంభం

- మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సానుకూల స్పందనపై వెల్లడించిన దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం పూర్తిచేయాలనే సంకల్పంతో ఏపీ యువజన క్రీడల ప్రమాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, దర్శి నియోజకవర్గ నాయకులతో కలిసి సచివాలయంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లుమ లక్ష్మీ వివరించారు. 2014 నుంచి 2019 మన తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు పూర్తి చేయాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని లక్ష్మీ విన్నవించారు. గతంలో మన ప్రభుత్వంలో స్థలం కేటాయించడం జరిగిందని దాదాపు 5 కోట్లు నిధులు కూడా ఖర్చు చేశామని ఆమె వివరించారు. అందుకు అవసరమైన మిగిలిన నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చించి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా దర్శిలో మినీ స్టేడియం నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరగా అంచనాలతో కూడిన నివేదికలను సిద్ధం చేయాలని, సంబంధిత శాఖ నుండి పూర్తి వివరాలను సేకరించి నిధులు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో వసతులు కల్పించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అందుకు అవసరమైన నిధులు ఇవ్వాలని కోరగా వెంటనే చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దర్శి ప్రజలకు రవాణాకు ఇబ్బంది లేకుండా అడగగానే పొదిలి నుండి గుంటూరు విజయవాడ నగరాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలకు అండ సీఎం సహాయ నిధి



కందుకూరు (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నిరుపేదలకు ఆరోగ్య విషయంలో అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం నియోజకవర్గంలోని 25 మంది బాధితులకు 11,65,744 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు. నియోజకవర్గంలో అనారోగ్య బాధితులు వాళ్ళ యొక్క ఆసుపత్రి ఖర్చులు గాను ఎంతో ఖర్చు చేసి నిస్సహాయ స్థితిలో ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితులకు సహాయం చేస్తున్నారని, రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ పేదల ప్రజల ఆరోగ్య విషయంలో కూటమి ప్రభుత్వం ఎంత మొత్తంలో అయినా ఖర్చు పెట్టటానికైన సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు.

## అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం కావాలి

కనిగిరి (చైతన్యరథం) అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ సమావేశపు హాలులో మంగళవారం నియోజకవర్గస్థాయి వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కనిగిరి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదిక తయారుచేయాలని సూచించారు. వర్షాల పడుతున్న ఈ తరుణంలో పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. పారిశుధ్య కార్మికులు కొరవడిన ప్రదేశాల్లో రోజువారీ కూలీల ద్వారానైనా పారిశుధ్య పనులు చేయించాలన్నారు. తద్వారా ప్రజలకు పారి శుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచిం చారు. చెత్త కుప్పల్లో వర్షాల కారణంగా దోమలు ప్రబలి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు తొలగించి బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. రైతాంగ సమస్యలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయశాఖ అధికారులు మరింత చొరవచూపాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## సర్వేపల్లిలో మరింత బలమైన శక్తిగా ఎదుగుతోన్న టీడీపీ

- కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంపై అన్ని వర్గాల్లో విశేష స్పందన : ఎమ్మెల్యే సోమిరెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): వైసీపీతో ఇక భవిష్యత్ లేదని ఒక్కొక్కరుగా ఆ పార్టీని వదిలేస్తున్నారని, కొంతమంది కీలక నాయకులు వైసీపీని ఇప్పటి వీడారని భవిష్యత్తులో నియోజకవర్గంలో టీడీపీకి ఎదురు లేదని, రాబోయే రోజుల్లో పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతోందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం కాకాణి సొంత మండలం పొదలకూరులో వైసీపీ నుంచి టీడీపీలోకి పలువురు వైసీపీ కార్యకర్తలు చేరారు. వారికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్టీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యంగా పార్లపల్లి మాజీ సర్పంచ్ గాలి పెద పెంచలయ్య, నీలి వెంకటనరసయ్య ఆధ్వర్యంలో 40 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరడం శుభపరిణామమని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు మంచి జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటికి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. సూపర్‌సిక్స్ కార్యక్రమాల్లో భాగంగా సామాజిక పింఛన్ల పెంపుదల, తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. ఉచిత గ్యాస్ పంపిణీ చేపట్టామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15న ప్రారంభమవుతుందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. పేదల రక్తమాంసాలతో జగన్ అండ్ కో వ్యాపారం చేశారని, కల్తీ మద్యం ద్వారా వేల కోట్లు అక్రమంగా సంపాదించారని అన్నారు. వారి పాపాలు నేడు పండాయని, రాబోయే రోజుల్లో జగన్ సైతం జైలుకు పోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శృతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టంలోనూ, బాధల్లోనూ వారికి తోడుగా ఉంటా

- పెనమలూరులో యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు... హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



పెనమలూరు (చైతన్యరథం): ప్రజల కష్టంలోనూ, బాధల్లోనూ వారికి తోడుగా ఉంటానని, అవసరాన్ని బట్టి యుద్ధప్రాతిపదికన అభివృద్ధికి కృషి చేస్తా, ప్రాధాన్యతా క్రమంలో కానూరు అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వ్యాఖ్యానించారు. పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాల్టీ కానూరు గ్రామంలో మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షం కారణంగా, కానూరు ప్రధాన రహదారి కెన్నెడీ స్కూల్ ప్రాంతంలో డ్రైనేజీ పారుదలలేక, వర్షపు నీరు రోడ్డుపై 2,3 అడుగుల మేర నిలిచి వేలాది మంది ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు రేయింబవళ్ళు ప్రధాన రహదారిపై నిలిచిన నీళ్లను అక్కడినుండి బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టి, ఈ రోజు ఉదయం నుండి కిలోమీటరు మేర రహదారి యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ.... ప్రకృతి విపత్తుల సమయంలో జరిగిన ఇబ్బందులను వారి రాజకీయ అవసరాల కోసం ప్రభుత్వం పై విమర్శలు చేసి, నా పై విమర్శలు చేసినా పట్టించుకునేది లేదని , 50 సంవత్సరాలు కానూరు గ్రామంలో పరిపాలించానని చెప్పుకునే నాయకులు, కానూరు గ్రామ భౌగోళిక పరిస్థితులు, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారుల గురించి తెలియకపోవడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ప్రజలకు కష్టంలో అండగా ఉంటా, బాధల్లో తోడుగా ఉంటా, అంతేగానీ తాటాకు చప్పుళ్ళు, చౌకబారు విమర్శలు మానుకోవాలని, రాజకీయాల్లో ఉండాలంటే ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గత రెండు రోజుల నుంచి అక్కడే ఉండి, రహదారి యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్న విషయాన్ని గమనించిన స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## రైతులపై జగన్‌రెడ్డి మొసలి కన్నీరు

- మండిపడ్డ టీడీపీ నేత ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం): రైతుల పేరు చెప్పుకుని నాడు అధికారంలోకి వచ్చి మోటార్లకు మీటర్లు బిగించి రైతులను మోసగించిన జగన్‌రెడ్డి నేడు మొసలి కన్నీరు కార్చుతున్నారని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండలంలోని కొంగళవీడు, బయనపల్లె, కొమ్మునూరు గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొన్నా రు. ఈసందర్భంగా కొంగళవీడు గ్రామంలో రూ. 15లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కొంగళవీడు నుంచి నరవ గ్రామానికి రూ. 3. 20కోట్లతో నిర్మించిన ఆర్‌అండ్‌బీ రోడ్డును ఆయన ప్రారంభించారు. వేములపాడు, కొమ్మునూరు గ్రామాలలో రూ. 20లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం గడిచిన ఏడాదిలో మహిళలు, రైతుల సంక్షేమంతోపాటు యువత భవిష్యత్ కోసం చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు చేసిందేమీ లేదని, కానీ జగన్‌రెడ్డి మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం గిట్టుబాటు ధరలు, పొగాకు, మామిడి కొనుగోళ్లకు కృషి చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని మొదటిగా ఆగస్టు 15వ తేదీన అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బైలడుగు బాలయ్య, మీసాల పాపయ్య, బాబాయి, మీసాల రమేష్ ఉన్నారు.

# తళతళ మెరిసిపోనున్న ఏపీ రోడ్లు



అమరావతి (చైతన్యరథం): ఏపీలో ప్రజలకు రోడ్ల సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రూ.1000 కోట్లతో కొత్త రోడ్లను నిర్మించనుంది. దీనికి సంబంధించి అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి..? ఏవి కొత్తగా నిర్మించాలి..? అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని 2వేల కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని.. వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం.. రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి..? ఏవి కొత్తగా నిర్మించాలి..? అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్థికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని.. అందుకే రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు**

"జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు. ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి" అని చంద్రబాబు అన్నారు.

**పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు**

12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా.. ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీ ఉన్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్1 ఏ కింద.. 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ రోడ్లను ఫేజ్ 1 బీ కింద.. అలాగే 20 నుంచి 40 కి.మీ. మధ్య ఉన్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద.. అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి-గాజువాక, గాజులమండ్యం-శ్రీసిటీ(సెజ్) రోడ్లు కూడా పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

# శ్రీశైలం జలాశయంలో భారీగా గుర్రపు డెక్క

శ్రీశైలం (చైతన్యరథం): నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయం ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా గుర్రపు డెక్క వచ్చి చేరుతుంది. ఈ గుర్రపు డెక్కన్ చూడగానే ఏదో వరి నాడు లెక్క కనిపిస్తుంది. ఎగువ కురుస్తున్న భారీ వర్షాలతో ఇప్పటికే లక్షకు పైగా క్యూసెక్కుల నీరు జలాశయానికి వచ్చి చేరుతుంది. అయితే ఈ గుర్రపు టెక్క ఎక్కువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుంచి వరద ప్రవాహానికి కొట్టుకొని వచ్చి శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్‌కి చేరుతుందిజ. ఇదంతా ఒక్క దక్కరకు చేరి చూడగానే ఏదో ఉద్యానవనంలా కనిపిస్తోంది. ఈ దృశ్యం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది. జలాశయం బ్యాక్ వాటర్‌లో సగభాగం గుర్రపుడెక్కతో విస్తరించుకుంది. పచ్చని ఆకులతో నీటిపై విస్తరించుకుంటున్న ఈ గుర్రపుచెక్క శ్రీశైలం అందాలను చూసేందుకు వచ్చే పర్యాటకులకు కనువిందు చేస్తోంది. ఈ దృశ్యం చూడడానికి ఎంతో అందంగా కనిపించడంతో పర్యాటకులు దీన్ని చూసేందుకు అసక్తి చూపుతున్నారు. అయితే నీటిమొత్తం విస్తరిస్తున్న ఈ గుర్రపు డెక్కను త్వరగతిన తొలగించకుంటే వాటి ఆకులు కుళ్లిపోయి వరద నీరు నీరు కలుషితం అయ్యే ప్రమాదముందని నిపుణులు చెబుతున్నారు. వాటి కారణంగా జలాశయంలోని చేపలకు కూడా ఇబ్బందులు ఎదురైతాయి అంటున్నారు. ఈ గుర్రపు డెక్క పూర్తిస్థాయిలో విస్తరించక ముందే తొలగించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో 2018 సంవత్సరంలో కూడా ఇలానే గుర్రపుడెక్క భారీగా శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరింది. అప్పుడు కూడా కొన్ని రోజుల తర్వాత దాన్ని తొలగించినట్టు తెలుస్తోంది.

# ఏడాదిలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలే చెబుతున్నారు

**●నాలుగేళ్లలో ఇంకా చేయాల్సింది చాలా ఉందన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**



రాప్తాడు (చైతన్యరథం): ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి గురించి ప్రజలే చెబుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గేట్ సమీపంలోని కాలనీలో నిర్వహించిన సుపరిపాలనలో – తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గత ప్రభుత్వ పాలన ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందన్నది కూడా తెలుసుకున్నారు. తల్లికి వందనం, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటివి అందాయా లేదా అని ఆరా తీశారు. ఇందులో చాలా మంది తమకు అన్ని పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్న సంతోషం కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా తల్లికి వందనం పథకం బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి 13వేల చొప్పున అందిందన్నారు. ఆగష్టు మొదటి వారంలో అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పథకాలన్నీ అమలు చేస్తున్నారన్నారు. అందునా పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్నామన్నారు. ఏడాది కాలంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో తాము చేసిన అభివృద్ధి కనిపిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ప్రజల కష్టాలపై ముందుగా స్పందించే నాయకుడు సీఎం చంద్రబాబు

**●సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్**



ధర్మవరం (చైతన్యరథం): ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే ముందుగా స్పందించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో పలువురికి ఆయన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని 13మందికి రూ.5.80 లక్షల రూపాయల చెక్కులను శ్రీరామ్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌కు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ వర్తించక అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు పొందిననట్టు వారు వివరించారు. ఆరోగ్యం విషయంలో ఇలా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారన్నారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలో ఎంతో మంది ఇలాంటి సాయం అందిందన్నారు. నియోజకవర్గ ప్రజల తరుపున శ్రీరామ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజల కష్టాలపై ముందుగా స్పందించే



కడప (చైతన్యరథం): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవిరెడ్డి మరియు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలు, వినతులను వారు నేరుగా స్వీకరించారు. అత్యవసరమైన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సమస్యపై వెంటనే స్పందిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పల్లెల్లో కనీసం రోడ్లు కూడా వేయలేకపోయారని, తమ ప్రభుత్వం పల్లెల రహదారులకు మహర్దశ కల్పించిందని తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవతో రైతన్నలను ఆదుకుంటామని, కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుదని ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవిరెడ్డి వ్యాఖ్యానించారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కూటమి మొదటి అడుగు

**● ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఇంటింటి ప్రచారం**



జుమ్మాలదిన్నె (చైతన్యరథం): సుపరిపాలనకు నాంది పలికే దిశగా తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమం క్రమంగా గ్రామస్థాయికి విస్తరిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం నియోజకవర్గం, కోసిగి మండలం, జుమ్మాలదిన్నె గ్రామాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యన్.రాఘవేంద్రరెడ్డితో కలిసి ఎమ్మెల్సీ బీటీ.నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కోసిగి ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, స్థానిక ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఉరవకొండ చౌడేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఉరవకొండ (చైతన్యరథం): ఉరవకొండలోని చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పెద్ద చౌడేశ్వరి, కోట చౌడేశ్వరి, పురమానకట్ట చౌడేశ్వరి, రామలింగ చౌడేశ్వరితో పాటు మరిన్ని ఆలయాల్లో అమ్మవారి మూల విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

# నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తాం

- ప్రతిపక్షాల అభ్యర్థనలను తోసిపుచ్చిన ఈసీ

న్యూఢిల్లీ : బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్న వేళ ఎట్టకేలకు కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. ఓటర్ల జాబితా విషయంలో ప్రతిపక్షాల విమర్శలపై స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేసింది. బీహార్‌లో నకిలీ ఓటర్లను ఎలా అనుమతిస్తామంటూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఈసీ సమర్థించుకుంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ క్రమంలో ప్రతిపక్షాల ఆరోపణలను తోసిపుచ్చారు.

దానికి అనుగుణంగానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాం. ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశాం. విమర్శలు, వివాదాలకు భయపడి రాజ్యాంగానికి వ్యతిరేకంగా మేం ఎలా పనిచేయగలం? చనిపోయిన ఓటర్ల పేరుతో నకిలీ ఓట్లను ఎలా అనుమతిస్తాం? శాశ్వతంగా వలస వచ్చిన వారు, రెండు ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్న వారు, విదేశీయులతో ఎలా ఓటు వేయిస్తాం? పారదర్శక పోలింగ్ కోసం ఓటరు జాబితాలను ప్రక్షాళన చేయకూడదా? రాజకీయ సిద్ధాంతాలకు అతీతంగా




దేశ పౌరులంతా ఈ ప్రశ్నలపై పునరాలోచన చేయాలని సీఈసీ తన ప్రకటనలో సూచించారు. ఈ ప్రక్రియ మొదట బీహార్‌లో, రానున్న రోజుల్లో మొత్తం దేశంలో జరుగుతుందని వెల్లడించారు.

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణలో కీలక విషయాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్లు ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండు చోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. ఇప్పటివరకు 7.68 కోట్ల మంది వివరాలను సేకరించినట్లు ఎన్నికల సంఘం పేర్కొంది.

ఆగస్టు 1 నుంచి ముసాయిదా ఎన్నికల జాబితా ప్రచురించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇప్పటికే వీటికి సంబంధించిన వివరాలను రాష్ట్రంలోని 12 ప్రధాన పార్టీలతో పంచుకున్నామని, తద్వారా పేర్లను ఎందుకు తొలగించామో అందరికీ తెలుస్తుందని పేర్కొంది. సెప్టెంబర్ 1 వరకు సామాన్యులు సహా ఎవరైనా అభ్యంతరాలు తెలపవచ్చని సూచించింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

## ఆరు పాక్ డ్రోన్లు కూల్చివేత



చండీగఢ్: ఎన్నిసార్లు హెచ్చరిస్తున్నా, బుద్ధి చెబుతున్నా పాకిస్థాన్ వక్రబుద్ధి మాత్రం మారడం లేదు. ఆ దేశ ఆగడాలు ఆగడం లేదు. ఏదో ఓ రకంగా కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలను, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపేందు కు పాకిస్థాన్ కుట్ర పన్నింది. దానిని భగ్నం చేసిన భారత సరిహద్దు దళం (బీఎస్ఎఫ్) ఆరు డ్రోన్లను కుప్పకూల్చింది. మూడు తుపాకీలు, మేగజీన్లతో పాటు కేజీ హెరాయిన్‌ను కూడా స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వెల్లడించారు.

బుధవారం రాత్రి.. అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. పాకిస్థాన్‌కు చెందిన డ్రోన్లు దూసుకొస్తున్నట్లు గుర్తించి కౌంటర్ ఆపరేషన్ చేపట్టారు. మోథే సమీపంలో 5 డ్రోన్లను నేల కూల్చారు. మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్లు, దాదాపు 1.07 కేజీల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు గురువారం తెల్లవారు జామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరో డ్రోన్‌ను కూల్చివేసినట్లు తెలిపారు. వీటితోపాటు దాల్ సమీపంలోని పంటపొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఓ మ్యాగజీన్ గుర్తించినట్లు బీఎస్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి.

## లోయలో పడ్డ బస్సు: ఏడుగురు మృతి





సిమ్లా: హిమాచల్‌ప్రదేశ్ మాండీ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. గురువారం ప్రమాదవశాత్తూ బస్సు లోయలో పడిన దుర్ఘటనలో ఏడుగురు ప్రయాణికులు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, జిల్లా ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు.. మాండీ నుంచి సర్కాఘాట్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు.

ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారని.. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ చనిపోయారన్నారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జిల్లా పోలీస్ ఉన్నతాధికారి వివరించారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు అన్వేషిస్తున్నామన్నారు. ఇక ఏదాది కాలంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పలు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. కొండ ప్రాంతాలు, ఇరుకైన రహదార్లు, వంకరటింకర రోడ్లు కావడం వల్లే తరచూ ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయనే వాదన సర్వత్రా వినిపిస్తోంది. మరీ ముఖ్యంగా మండి, కులు, చంబా వంటి పర్వత ప్రాంత జిల్లాల్లో ఈ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని చెబుతున్నారు.

### అహ్మదాబాద్ ప్రమాదం తరువాత..

## ఎయిర్ ఇండియాలో పెరిగిన పైలట్ల సిక్‌లీవ్‌లు

న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానానికి జరిగిన ఘోరప్రమాద ఘటన ప్రభావం పైలట్లపైనా చూపించింది. ఆ ప్రమాదం తరువాత ఎయిరిండియా సంస్థకు చెందిన 100 మందికిపైగా పైలట్లు సిక్‌లీవ్ తీసుకున్నారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌కు కేంద్రం వెల్లడించింది. గత నెల 12వ తేదీన జరిగిన దుర్ఘటన తర్వాత ఎయిరిండియాలో సిక్ లీవ్‌ల సంఖ్యలో భారీ పెరుగుదల కనిపించింది. నాలుగురోజుల వ్యవధిలో ఆ సెలవులు తీసుకున్నవారి సంఖ్య 112గా ఉంది. వారిలో 51 మంది కమాండర్లు (పీ 1), 61 మంది ఫస్ట్ ఆఫీసర్లు (పీ 2) ఉన్నారని పౌర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ లోక్‌సభకు వెల్లడించారు. అలాగే 2023లో విమానయాన సంస్థలకు ఇచ్చిన నోటీసుల గురించి ప్రస్తావించారు. సిబ్బందికి వైద్య పరీక్షల సమయంలో త్వరితగతిన మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి అవసరమైన ఏర్పాట్లు ఉండాలని వాటిల్లో పేర్కొన్నట్లు వెల్లడించారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు విమానయాన సిబ్బంది, ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ ఆఫీసర్లకు సహాయం చేసేందుకు పీర్ సపోర్ట్ గ్రూప్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.



**డీజీసీఏ నోటీసులు**

గత నెల 12వ తేదీన అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా ఏఐ171 విమాన ప్రమాదంలో మొత్తం 260 మంది మృతి చెందారు. ఈ నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా విమానాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఎయిరిండియాకు తాజాగా నాలుగు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. క్యాబిన్ సిబ్బంది విశ్రాంతి, శిక్షణ నిబంధనలు, నిర్వహణ కార్యకలాపాలకు సంబంధించి ఉల్లంఘనలు జరిగిన అంశాన్ని ఎయిరిండియా అంగీకరించినట్లు తెలుస్తోంది.

మరోవైపు భద్రతా ఉల్లంఘనలపై ఎయిరిండియాకు గత ఆరు నెలల్లో తొమ్మిది షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పౌరవిమానయాన శాఖ ఇటీవల రాజ్యసభలో వెల్లడించింది. ఒక ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే తాజాగా మరో నాలుగు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

## దోపిడీ దొంగలను పట్టించిన పావ్ బాజీ!



ఇష్టమైన తిండిపై మోజు దొంగలను పట్టించింది. ఒక్కోసారి చిన్న చిన్న పొరపాట్లే. భారీ కుంభకోణాలను, దొంగతనాలను బయట పెడుతుంటాయి. కర్ణాటకలోని కలబురిగిలో ఇదే తరహా ఘటనే చోటు చేసుకుంది. పావ్‌బాజీ తినాలన్న కోరిక.. దాదాపు రూ.2.15 కోట్ల దొంగతనాన్ని బయట పెట్టింది. జులై 11న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు తాజాగా వెల్లడించారు. కలబురిగిలోని మారాతుల్లా మాలిక్‌కు చెందిన బంగారు దుకాణంలో పట్టపగలే నలుగురు వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ప్రధాన సూత్రధారి ఫరూక్ అహ్మద్ దుకాణం బయట గమనిస్తుండ గా.. మిగతా ముగ్గురూ మాస్కులు ధరించి లోపలికి వెళ్లి.. యజమాని కాళ్లు, చేతులు కట్టేసి.. తుపాకీతో బెదిరించి బలవంతంగా లాకర్ ఓపెన్ చేయించారు. డబ్బు, బంగారంతో అక్కడి నుంచి పరారయ్యారు.

మారాతుల్లా మాలిక్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దుకాణం ముందున్న సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించగా.. లోపలి నుంచి వచ్చిన ముగ్గురు నిందితులు, బయట ఉన్న ఫరూక్ అహ్మద్ దగ్గరికి వచ్చి.. ఏదో మాట్లాడారు. అక్కడి నుంచి నలుగురూ కలిసి వెళ్లిపోయారు. కొంత దూరం వెళ్లిన ఫరూక్ మళ్లీ వెనక్కి వచ్చి ప్లేట్ పావ్‌బాజీ తిన్నాడు. దుకాణదారుకు రూ.30 ఫోన్‌పే చేశాడు. అదే అతడిని పట్టించింది. ఆ లావాదేవీ ద్వారా ఫోన్ నెంబర్‌ను గుర్తించిన పోలీసులు.. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. దాదాపు 3 కిలోల బంగారం, కొంత నగదును దొంగిలించినట్లు అంగీకరించాడు. అయితే.. ఇక్కడా ఒక ట్విస్ట్ చోటుచేసుకుంది. దోపిడీకి గురైన సొత్తును దుకాణం యజమాని తక్కువగా చెప్పినట్లు వెల్లడయింది. కేవలం 805 గ్రాముల బంగారం, కొంత నగదు పోయినట్లు మారాతుల్లా ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. అతడిని కూడా విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు ఫరూక్ అహ్మద్ కూడా ఓ బంగారు దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అయితే, వ్యాపారంలో దాదాపు రూ.40 లక్షల వరకు నష్టపోయాడు. వాటి నుంచి బయటపడాలనే ఉద్దేశంతోనే.. ఇతర నేరగాళ్లతో జట్టు కట్టి దోపిడీకి పన్నాగం పన్నినట్లు పోలీసులు భావిస్తున్నారు. దోపిడీ జరిగిన వెంటనే కొంత బంగారాన్ని కరిగించినట్లు తెలుస్తోంది. నిందితుడి నుంచి 2.865 కేజీల బంగారు ఆభరణాలు, రూ.4.80 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. మిగతా నిందితుల కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కొత్తపార్టీ పెడతా

- టీఎంసీ రెబల్ ఎమ్మెల్యే



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలో ముసలం రేగింది. టీఎంసీ రెబల్ నాయకుడు, ప్రస్తుత ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్.. తాను కొత్త పార్టీ ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. బెంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ దాదాపు 50 స్థానాల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. భరత్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న టీఎంసీ ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్.. ఇటీవలి కాలంలో పార్టీ హైకమాండ్‌ను లక్ష్యంగా చేసుకుని పలుమార్లు తీవ్రవిమర్శలు చేశారు. పలువురు నేతలకు వ్యతిరేకంగా గళం వినిపించారు. దీంతో, రంగంలోకి దిగిన పార్టీ పెద్దలు.. ఎమ్మెల్యే కబీర్‌ను హెచ్చరించారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని పార్టీ నాయకత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నట్లు కబీర్ ప్రకటించారు.

# శాంతి బాటలో ఉమ్మడి అడుగు

**ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు - భారత్ -బ్రిటన్ మైత్రిపై ప్రధాని మోదీ స్పష్టం - చారిత్రక ఒప్పందంపై ఇరు దేశాల సంతకాలు**

భారత్–బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు ఇరు దేశాలమధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "భారత్– బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్–2035 లక్ష్యంగా సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాల్లో కలిసి సాగుతాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతలపట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్– బ్రిటన్లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు... ఇది శాంతికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నా. ఎన్నారైలు భారత సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... అదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్– బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు.





స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**ఫర్వాలేదు.. ఇంగ్లీష్ పదాలు వాడొచ్చు**

చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. "ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దానిగురించి చింతించకండి" అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదంటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. రెండు దేశాల సందర్శనలో భాగంగా ప్రధాని మోదీ ప్రస్తుతం బ్రిటన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్– బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## రష్యాలో ఘోర ఘటన

***కుప్పకూలిన విమానం: 43మంది దుర్మరణం***

రష్యాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. 49మందితో వెళ్తున్న ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత విమానం అదృశ్యమైనట్టు వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్టు అధికారులు నిర్ధరించారు. ఈ దుర్ఘటనలో విమానంలోని ప్రయాణికులందరూ మృతిచెందారు. అంగారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఏఎన్–24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లోని టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ అవ్వాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్టు గుర్తించారు.

ఘటనా స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాదం ధాటికి విమానం పూర్తిగా కాలిపోయింది. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ విమానం తొలుత ల్యాండింగుకు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదట. రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్‌నుంచి గల్లంతై కూలినట్టు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్టు రష్యన్ మీడియా కథనాలు వెల్లడించాయి. విమానం కూలిన ప్రాంతంలో శకలాలకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ప్రమాదంలో మొత్తం 49మంది మరణించారని ఎమర్జెన్సీ సర్వీసెస్ చెప్పినట్లు రష్యా అధికారిక మీడియా కథనాలు వెల్లడించాయి. ల్యాండింగ్ సమయంలో వాతావరణం అనుకూలించకపోవడం, పైలట్ తప్పిదం కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## గజరాజు ఆగ్రహానికి సీఈవో బలి

ఏనుగు దాడిలో ఒక సంపన్న సీఈఓ ప్రాణాలు కోల్పోయారు. ఆయన దక్షిణాఫ్రికాలో విలాసవంతమైన గోండ్వానా ప్రైవేటు గేమ్ రిజర్వుకు సహయజమానిగా వ్యవహరిస్తున్నారు. ఏనుగును పక్కకు తోలుతుండగా ఈ ఘటన చోటుచేసుకుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ గేమ్ రిజర్వ్ సీఈఓ పేరు ఎల్సీ కాన్రాడీ (39). దక్షిణాఫ్రికా ఎకో టూరిజంలో ఆయన అందరికీ సుపరిచితులు. రోజూలాగే కార్యకలాపాలు పరిశీలిస్తుండగా ఘటన చోటుచేసుకుంది. టూరిస్టు లాడ్జిలకు దూరంగా ఏనుగుల గుంపును తోలుతుండగా.. ఒకటి మాత్రం విపరీతంగా ప్రవర్తించింది. తన దంతాలతో నెట్టి, పలుమార్లు తొక్కిందని, పక్కనే ఉన్న రేంజర్లు కాన్రాడీని రక్షించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని వెల్లడించారు.

గోండ్వానా ప్రైవేటు గేమ్ రిజర్వ్.. ఫైల్స్టార్ సఫారీ లాడ్జి. బిగ్ ఫైవ్ (ఆఫ్రికా సింహం, ఏనుగు, చిరుతపులి, కేప్ బఫెలో, ఖడ్గమృగం)ను చూసిన అనుభూతి కోసం ఇక్కడికి పలువురు ప్రముఖులు, పర్యాటకులు వస్తుంటారు. కాగా.. గత ఏడాది కూడా ఈ రిజర్వులో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. 36 ఏళ్ల సిబ్బంది ఒకరు ఇలాగే ఏనుగు దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ వరుస ప్రమాదాలతో ఈ ప్రదేశాల్లో భద్రతా నియమావళిపై చర్చ మొదలైంది.

## స్కాచ్.. కార్ల ధరలు తగ్గేనా?

**నైపుణ్య శిక్షణకూ అవకాశమంటున్న నిపుణులు - బ్రిటన్‌తో ఎఫ్‌టిఏపై వాణిజ్య అంచనాలు**



భారత్–బ్రిటన్ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, పెట్టుబడులు పెంచడమే లక్ష్యంతో ఇరు దేశాలు చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశాయి. సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం పేరుతో చేసుకున్న ఈ ఒప్పందం అనేక రంగాల్లో దోహదం చేయనుందని నిపుణుల అంచనా. ముఖ్యంగా ఇరు దేశాలు పరస్పరం దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను తగ్గించడంతోపాటు పలు వస్తువులను మార్కెట్లో స్వేచ్ఛగా విక్రయించేందుకు మార్గం సుగమం చేయడం ప్రధాన అంశంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బ్రిటన్‌నుంచి దిగుమతి చేసుకొనే కొన్ని వస్తువుల ధరలు తగ్గే అవకాశముందని అంచనా. భారత్ ఎగుమతి చేసే శ్రామిక ఆధారిత ఉత్పత్తులపై సుంకాలు తగ్గుతాయి. లెదర్, పాదరక్షలు, జౌళివంటి ఎగుమతి చేసే ఉత్పత్తులు, బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే స్కాచ్ వీస్కీ, కార్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది. స్కాచ్ విస్కీపై ప్రస్తుతం దిగుమతి సుంకం 150శాతం ఉంది. దీన్ని తొలుత 75 శాతానికి తగ్గించనుండగా... వచ్చే పదేళ్ల నాటికి 40 శాతానికి తగ్గిస్తారు. దీంతో ధరలు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ.. అవి ఏమేరకు తగ్గుతాయనే విషయం ఆయా రాష్ట్రాల మద్యం విధానంపై ఆధారపడి ఉంటుంది.

సాఫ్ట్‌డ్రింక్స్, కాస్మొటిక్స్, చాక్లెట్లు, బిస్కెట్లు, వైద్య పరికరాలను బ్రిటన్ కంపెనీలు మన దేశంలో తేలికగా విక్రయించే అవకాశం ఉంది. వీటి ధరలు కూడా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక కార్లపై విధిస్తున్న 100 శాతం సుంకాలను ఇరు దేశాలు 10 శాతానికి తగ్గించనున్నాయి. దీంతో రానున్న రోజుల్లో వీటి ధరలు తగ్గే అవకాశం ఉంది. భారత్‌నుంచి బ్రిటన్‌కు ఎగుమతి అయ్యే వస్తువులపైనా బ్రిటన్ సుంకాలు తగ్గించనుంది. బంగారు నగలు, వజ్రాలు, లెదర్, వస్త్రాలు, పాదరక్షలుపై సుంకాలు తగ్గనుండగా.. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, బాస్మతి బియ్యం, టీ, మసాలాలను ఇంగ్లండ్ మార్కెట్లో స్వేచ్ఛగా విక్రయించే వీలు కలుగుతుంది. ఈ ఒప్పందం ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణకు దోహదపడుతాయని ఇరు దేశాల ఆశిస్తున్నాయి. ఐటీ, అనుబంధ రంగాలు, ఆర్థిక సేవలు, మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, ఆర్కిటెక్చరల్, ఇంజినీరింగ్ రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు వ్యాపార, విద్యాపరమైన రంగాల్లో నైపుణ్య శిక్షణకు అవకాశాలు మెరుగవుతాయని అంచనా.

## ఆగ్నేయాసియాలో యుద్ధమేఘాలు!?

**థాయ్ -కంబోడియాల మధ్య సరిహద్దు వివాదం**

సరిహద్దు గొడవలు.. మందుపాతరల ఘర్షణలు.. వెరసి ఆసియాలోని రెండు దేశాలు థాయ్‌లాండ్ –కంబోడియాలను యుద్ధం ముందు నిలిపాయి. సరిహద్దు వివాదంతోనే థాయ్ ప్రధాని ఏకంగా పదవిని కోల్పోయారు. ఈ రెండు దేశాల మధ్య సరిహద్దు 508 మైళ్లు. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. ఇరు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ.. సరిహద్దులు మాత్రం తరచూ ఘర్షణలతో రగులుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం పోరాటం జరుగుతోంది. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీమ్ విహార్ కీలకమైంది. దీనిని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌లాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌లాండ్.. అంగీకరించింది. కానీ, ఆ దేవాలయం కేంద్రంగా స్థానిక సెంటిమెంట్లు తరచూ వివాదాలకు కారణమవుతున్నాయి. కంబోడియా విజ్ఞప్తి మేరకు 2008లో ఈ ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. దీనిని థాయ్‌లాండ్ తీవ్రంగా వ్యతిరేకించింది. కంబోడియా నాడు చూపిన మ్యాప్‌లో 4.6 చదరపు మైళ్లను ఆక్రమించుకొన్నట్లు ఆరోపించింది. వాస్తవానికి ఇక్కడ సరిహద్దుల నిర్ధరణ జరగలేదు. ఇది 2008–11 మధ్య పలుసార్లు ఘర్షణలకు దారితీసింది. 2011లో దాదాపు డజనుమంది ప్రాణాలు కోల్పోయారు. సరిహద్దుల్లోని వేలమంది ఇళ్లను వదిలి పారిపోయారు. కొన్నేళ్ల ముందు ఐసీజే మరో తీర్పు ఇచ్చి అగ్గి రాజేసింది. ప్రీహ్ విహార్ పరిసరాల్లో కంబోడియా సార్వభౌమత్వం ఉందని.. థాయ్ దళాలు వైదొలగాలని కోరింది. దీనికి బ్యాంకాక్ అంగీకరించినా.. మ్యాపులు, మిలిటరీ గస్తీలపై వివాదం మొదలైంది. ఇక తమ దేశ పరిధిలోని సురిన్ ప్రావిన్స్‌లోని ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ప్రాంతాలు కూడ ఇరు దేశాల వివాదాస్పద ప్రదేశాలుగా మారిపోయాయి. ఈ ఏడాది మేలో జరిగిన ఘర్షణలో కంబోడియా సైనికుడు మృతి చెందాడు. పినోమ్ పెన్‌లో ఇది జాతీయవాద సెంటిమెంట్‌ను ఎగదోసింది. అధికారం చేపట్టిన పది నెలలకే థాయ్‌లాండ్ యువ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రాకు పదవీగండం ఈ వివాదం నుంచే వచ్చింది. కంబోడియా మాజీ ప్రధాని హున్‌సేన్‌తో ఫోన్‌కాల్‌లో మాట్లాడింది. అంకుల్ అంటూ ఆయనను సంబోధించిన ఆమె.. తన దేశంలోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా థాయ్ ఆర్మీ కమాండర్ తనకు వ్యతిరేకంగా ఉన్నాడని పేర్కొన్నారు. అయితే, వీరిద్దరి మధ్య జరిగిన ఈ ఫోన్‌కాల్ సంభాషణ లీకైంది. దీంతో సొంతపక్షం నుంచే ఎదురుదెబ్బ తగిలింది. ప్రధాని ఫోన్‌తో తమ దేశ పరువు, ఆర్మీ గౌరవం దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ షినవత్రా సంకీర్ణ ప్రభుత్వం నుంచి కన్జర్వేటివ్ భూమ్‌జాన్‌థాయ్ పార్టీ విడిపోయింది. షినవత్రా పదవిని కోల్పోయారు. ఇక్కడ కంబోడియా వ్యతిరేక సెంటిమెంట్ ఎంత బలంగా ఉందో ఈ ఘటన చెబుతోంది.

# ఇంగ్లాండ్ మళ్లీ బజ్‌బాల్

## నాలుగో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 225/2 - భారత్ 358 ఆలౌట్ - గాయంతోనే బ్యాటింగ్‌కు దిగి అర్ధసెంచరీ సాధించిన పంత్

మాంచెస్టర్: ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో రెండో రోజు గురువారం ఆట ముగిసే సరికి ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 264/4తో ఆటను మొదలు పెట్టిన టీమ్ ఇండియా... 358 పరుగులకు ఆలౌటైంది. లార్డ్స్ టెస్టులో బ్యాటింగ్‌లో దూకుడుకు దూరంగా ఉన్న ఇంగ్లాండ్.. ఈ మ్యాచ్ లో మళ్లీ బజ్‌బాల్ అస్త్రాన్ని బయటికి తీసింది. ఓపెనర్లు బెన్ డకెట్ (94, 100 బంతుల్లో 13 ఫోర్లు), జాక్ క్రాలీ (84, 113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగి ఆడి తొలి వికెట్‌కు 166 పరుగులు జోడించారు. వీరిద్దరూ స్వల్ప వ్యవధిలో ఔటైనా రెండో రోజును ఇంగ్లాండ్ సంతృప్తికరంగానే ముగించింది. ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 2 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. 46 ఓవర్లు ఆడిన ఇంగ్లాండ్ దాదాపు ఐదు రన్‌రేట్‌తో బ్యాటింగ్ చేసింది. ఓలీ పోప్ (20), జో రూట్ (11) క్రీజులో ఉన్నారు. రవీంద్ర జడేజా, అన్షుల్ కాంబోజ్ చెరో వికెట్ పడగొట్టారు.

అంతకుముందు తొలిరోజు స్కోరు 264కి మరో 94 పరుగులు జోడించిన భారత్ చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. తొలి రోజు కాలికి గాయమవడంతో 37 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద మైదానాన్ని వీడిన రిషబ్ పంత్ (54, 75 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) తిరిగి బ్యాటింగ్‌కు వచ్చి అర్ధ శతకం చేశాడు. ఓవర్ నైట్ స్కోరు 19తో ఆటను మొదలు పెట్టిన శార్దూల్ ఠాకూర్ (41, 88 బంతుల్లో 5 ఫోర్లు) రాణించాడు. వాషింగ్టన్ సుందర్ (27: 90 బంతుల్లో), రవీంద్ర జడేజా (20) పరుగులు చేశారు.

ఓవర్నైట్ స్కోరుతో 19తో ఆటను ఆరంభించిన రవీంద్ర జడేజా (20, 40 బంతుల్లో) ఎక్కువసేపు నిలవలేదు. ఆట మొదలైన రెండో ఓవర్లోనే పెవిలియన్ చేరాడు. అతడిని జోఫ్రా ఆర్చర్ పెవిలియన్‌కు పంపాడు. సెకండ్ స్లిప్‌లో ఉన్న బ్రూక్ తన కుడివైపున కు డైవ్ చేసి క్యాచ్ అందుకోవడంతో జడేజా వెనుదిరి గాడు. తర్వాత సుంద ర్‌తో కలిసి శార్దూల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జడేజా ఔటైన తర్వాతి ఓవర్లో శార్దూల్ రెండు ఫోర్లు కొట్టాడు. ఆర్చర్ బౌలింగ్‌లో సుందర్ బౌండరీ రాబట్టడంతో స్కోరు 300 దాటింది. అర్ధ శతకం దిశగా సాగుతున్న శార్దూల్‌ను స్టోక్స్ ఔట్ చేశాడు. ఔట్‌స్వింగర్ బంతిని డ్రైవ్ చేయబోగా బ్యాట్ ఎడ్జ్‌కు తగిలి గాల్లోకి లేచింది. గల్లీలో ఫీల్డింగ్ చేస్తున్న బెన్ డకెట్ క్యాచ్‌ను ఒడిసిపట్టాడు. శార్దూల్, సుందర్ ఆరో వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం (101 బంతుల్లో) నెలకొల్పారు.

### పంత్ రికార్డు

ఈ టెస్ట్‌లో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ గాయాన్ని సైతం లెక్క చేయకుండా బరిలోకి దిగిన పంత్.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ చరిత్రలో అత్యధిక పరుగులు (67 ఇన్నింగ్స్‌లో 2719 పరుగులు) చేసిన భారత ఆటగాడిగా అవతరించాడు. ఈ రికార్డు ఇంతకుముందు రోహిత్ శర్మ (69 ఇన్నింగ్స్ 2716 పరుగులు) పేరిట ఉండేది. పంత్ తాజాగా ఆ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో పంత్ 54 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. తొలి రోజు ఆటలో 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్ అయిన పంత్.. రెండోరోజు మరో 17 పరుగులు జోడించి పెవిలియన్‌కు చేరాడు. గాయంతో బాధపడుతూనే పంత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. పంత్ వీరోచిత పోరాటాన్ని అందరూ అభినందించారు. పంత్ హాఫ్ సెంచరీకి చేరువలో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ లో కొట్టిన ఓ సిక్సర్ మ్యాచ్ మొత్తానికే హైలైట్‌గా నిలిచింది. ఈ సిక్సర్‌తో పంత్ భారత్ తరపున టెస్ట్‌ల్లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా వీరేంద్ర సెహ్వాగ్ రికార్డును (90 సిక్సర్లు) సమం చేశాడు. హాఫ్ సెంచరీ పూర్తి కాగానే పంత్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. పంత్ ఔటయ్యాక భారత్ ఇన్నింగ్స్ కొద్ది క్షణాల్లోనే ముగిసింది.

### పంత్‌కి చప్పట్లతో స్వాగతం

కాగా తొలి రోజు కాలికి గాయమవడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన పంత్.. శార్దూల్ ఔటైన తర్వాత బ్యాటింగ్‌కు వచ్చాడు. గాయమైనా ధైర్యంగా బ్యాటింగ్‌కి వచ్చిన పంత్ దృఢసంకల్పానికి మద్దతు తెలుపుతూ భారత అభిమానులతో పాటు ఇంగ్లాండ్




అభిమానులు కూడా చప్పట్లతో స్వాగతం పలికారు.

తొలి రోజు యశస్వి జైస్వాల్ (58), కేఎల్ రాహుల్ (46), సాయి సుదర్శన్ (61) రాణించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్‌స్టోక్స్ (5/72) రాణించాడు. జోఫ్రా ఆర్చర్ 3, క్రిస్ వోక్స్, లియామ్ డాసన్ తలో వికెట్ తీసుకున్నారు.

# పంత్ గాయం తీవ్రం

## - ఐదో టెస్ట్‌కు దూరమని ప్రకటించిన బీసీసీఐ
## - ప్రత్యామ్యాయ కీపర్‌గా నారాయణన్ జగదీశన్?



మాంచెస్టర్: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలి రోజు టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ గాయపడిన విషయం తెలిసిందే. పంత్ గాయం తీవ్రత అధికంగా ఉన్నా జట్టు అవసరాల దృష్ట్యా రెండో రోజు బ్యాటింగ్‌కు దిగి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అయితే పంత్ సేవలు కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమవుతాయని, అతను వికెట్ కీపింగ్ చేయడని బీసీసీఐ స్పష్టం చేసింది. జట్టు అవసరాల దృష్ట్యా పంత్‌ను ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌ను వాడుకున్నా, ఐదో టెస్ట్‌లో మాత్రం అతను బరిలోకి దిగే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో పంత్‌ను ప్రత్యామ్నాయంగా ఎవరో ఒకరిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ధృవ్ జురెల్ అందుబాటులో ఉన్నా, కవర్ ప్లేయర్ ఎంపిక తప్పనిసరి అవుతుంది.

నిన్నటి వరకు పంత్‌కు ప్రత్యామ్నాయంగా ఇషాన్ కిషన్ ను ఎంపిక చేస్తారని ప్రచారం జరిగినా అతడూ ఇటీవల ఒక ప్రమాదంలో గాయపడటంతో తాజాగా కొత్త పేరు తెరపైకి వచ్చింది. చివరి టెస్ట్ కోసం పంత్‌కు రీ ప్లేస్‌మెంట్‌గా తమిళనాడుకు చెందిన రైట్ హ్యాండ్ వికెట్ కీపర్ బ్యాటర్ నారాయణన్ జగదీశన్ పేరు దాదాపుగా ఖరారైనట్లు సమాచారం.

29 ఏళ్ల జగదీశన్ ఐపీఎల్లో సీఎస్‌కే, కేకేఆర్ తరపున ఆడాడు. చివరిగా అతను 2023 సీజన్లో కేకేఆర్‌లో ఉన్నాడు. జగదీశన్ ఐపీఎల్లో పెద్దగా రాణించకపోయిన దేశవాలీ క్రికెట్లో అద్భుతాలు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ (277).. లిస్ట్-ఏ క్రికెట్లో వరుసగా ఐదు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు చేసిన వరల్డ్ రికార్డు ఇతని ఖాతాలో ఉన్నాయి. వికెట్ కీపర్‌గానూ బాగానే రాణిస్తున్నాడు.

ఆరువారాలు విశ్రాంతి?

పంత్ గాయంపై అధికారిక నివేదిక వెల్లడి కానప్పటికీ భారత జాతీయ మీడియాలో మాత్రం 'పంత్ ఇంజూరీ రిపోర్ట్' అంటూ కథనాలు వచ్చాయి. వాటి ప్రకారం ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని పంత్‌కు వైద్య బృందం సూచించినట్లు వార్తలు వస్తున్నాయి. పంత్ కుడికాలు చివరి వేలికి ఫ్రాక్చర్ అయినట్లు అందులో పేర్కొన్నాయి. వోక్స్ బౌలింగ్లో రివర్స్ స్వీప్ ఆడుతూ బంతి బలంగా పాదానికి తాకింది. నొప్పితో పంత్ విలవిలాడిపోయాడు. కనీసం నిలబడేందుకూ కాలు సహకరించకపోవటంతో అతడిని స్ట్రెచ్చర్‌పై మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు.

# 2026లో మరోసారి ఇంగ్లాండ్‌కు టీమిండియా

## - ఐదు టీ 20లు, మూడు వన్డేల షెడ్యూల్ విడుదల




ముంబయి: పరిమిత ఓవర్ల క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణలో భాగంగా టీమిండియా 2026లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా భారతజట్టు ఇంగ్లాండ్‌తో 5 టీ20లు, 3 వన్డేలు ఆడనుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ తాజాగా విడుదల చేసింది.

తొలి టీ20 జులై 1న డర్హామ్, రెండో టీ20 జులై 4న మాంచెస్టర్, మూడో టీ20 జులై 7న నాటింగ్హామ్, నాలుగో టీ20 జులై 9న బ్రిస్టల్, అయిదో టీ20 జులై 11న సౌతాంప్టన్ వేదికగా జరగనున్నాయి. అలాగే మొదటి వన్డే జులై 14న బర్మింగ్హామ్, రెండో వన్డే జులై 16న కార్డిఫ్, మూడో వన్డే జులై 19న లార్డ్స్ వేదికగా నిర్వహించనున్నారు.

అలాగే ప్రస్తుతం టీన్‌ఇండియా.. టెండూల్కర్- అండర్సన్ ట్రోఫీ నేపథ్యంలో ఇంగ్లాండ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఐదు టెస్ట్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఇప్పటికే మూడు టెస్ట్ మ్యాచ్‌లు ముగియగా రెండింట్లో ఇంగ్లాండ్, ఒకదానిలో టీమిండియా విజయం సాధించాయి. ప్రస్తుతం మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది.

# బెంగళూరు తొక్కిసలాట..

# చర్యలకు సిద్ధమవుతున్న కర్ణాటక సర్కార్

బెంటళూరు: ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజేతగా నిలిచిన తరువాత బెంగళూరులో జరిగిన విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై చర్యలకు కర్ణాటక సర్కారు సిద్ధమవుతోంది. ఈ ఘటనపై తాజాగా జస్టిస్ జాన్ మైఖేల్ డి'కున్హా కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించింది. దీంతో ఆర్సీబీ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), ది కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, బెంగళూరు పోలీసులు అధికారులపై చర్యలు తీసుకొనేందుకు రంగం సిద్ధం చేసినట్లైంది.

జూన్ 4వ తేదీన మధ్యాహ్నం స్టేడియం చుట్టూ దాదాపు 14 కి.మీ. దూరం వరకు ప్రజలు గుమిగూడారు. 3.25 సమయంలో మైదానం వద్ద పెద్దసంఖ్యలో ఉన్న అభిమానులు అదుపు తప్పారు. ఫలితంగా తొక్కిసలాట చోటు చేసుకొని 11 మంది మృతి చెందగా.. 50 మంది గాయపడ్డారు. 12, 21 గేట్ నంబర్ల వద్ద ప్రజలు బలవంతంగా లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకొని ఉద్రిక్తతలను తగ్గించారు. ఈ మొత్తం ఘటనపై ఏర్పాటు అయిన న్యాయ కమిషన్ ఇటీవలే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది.

ఈ ఘటనకు కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, బెంగళూరు పోలీసులదే బాధ్యత అని జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన నివేదిక పేర్కొంది. విచారణలో



భాగంగా ఘటనతో సంబంధం ఉన్న ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం, పోలీస్ అధికారుల వాంగ్మూలాలు రికార్డు చేసింది. ఆర్సీబీ విజయోత్సవాల్లో తీవ్ర భద్రతా వైఫల్యాన్ని గుర్తించింది. స్టేడియం లోపల కేవలం 79 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని, ఇక బయట ఎవరూ లేరని పేర్కొంది. ఘటనా స్థలం వద్ద అంబులెన్స్‌ల జాడ లేదని పేర్కొంది. అలాగే పోలీసు యంత్రాంగ వైఫల్యం స్పష్టంగా ఉందని నివేదికలో కమిషన్ వెల్లడించింది. ఘటన జరిగిన తర్వాత జాయింట్ కమిషనర్ సాయంత్రం నాలుగు గంటలకు వచ్చారని, 5.30గంటలు తర్వాతే పోలీస్ కమిషనర్‌కు ఈ విషయంపై సమాచారం ఇచ్చారని తెలిపింది.

## కింగ్డమ్ టికెట్ ధరలు పెంపు

విజయ్ దేవరకొండ హీరోగా రానున్న లేటెస్ట్ యాక్షన్ మూవీ 'కింగ్డమ్' 31న విడుదలవుతుంది. ఈ నేపథ్యంలోనే టికెట్ ధరల పెంపు కోరుతూ చిత్రబృందం ఏపీ ప్రభుత్వాన్ని ఇటీవల కోరింది. సినిమా విడుదల రోజునుంచి పది రోజులపాటు ధరల పెంపునకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్స్‌పై రూ.50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.75 (జీఎస్టీతో కలిపి) పెంచుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించినట్టు తెలుస్తోంది.



## నాన్న గిఫ్ట్ మెమరబుల్



నా పేరెంట్స్ ఎక్కువగా గర్వపడిన సందర్భమదేనంటూ -పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంది నటి రష్మిక. తాను నటించిన సినిమాలనూ రష్మిక ఒక్కసారి సమీక్షించుకుంది. ఓ బ్రాండ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఆమెకు కొన్ని ఫొటోలు చూపించినపుడు.. వాటి వెనుక కథను చెప్పింది. బెంగళూరు విమానాశ్రయంలో తన తండ్రితో కలిసి దిగిన ఫొటో గురించి చెబుతూ.. "నేను 'ఫ్రెష్ ఫేస్' టైటిల్ గెలిచిన సమయంలో (2014).. కానుకగా కొన్న గొలుసును ఎయిర్‌పోర్టులోనే నాన్న నా మెడలో వేసి గిఫ్ట్ ఇచ్చారు. ఈ మరుపురాని క్షణాలను అమ్మ కెమెరాలో బంధించింది. నా విషయంలో పేరెంట్స్ అప్పుడే ఎక్కువగా గర్వపడ్డారని అనుకుంటున్నా" అంది రష్మిక. సినిమాల గురించి మాట్లాడుతూ.. 'వారసుడు'లో విజయ్‌తో కలిసి నటించే అవకాశం వచ్చినప్పుడు చాలా సంతోషించానని చెప్పింది. 'పుష్ప 2' చిత్రం షూటింగ్ ఆఖరి రోజున భావోద్వేగానికి గురయ్యానని, ప్రస్తుతానికి ఈ మూవీ టీంను మిస్ అవుతున్నానని, 'పుష్ప 3'తో మళ్లీ కలుస్తామని పేర్కొంది. 'యానిమల్' సినిమాతో రణ్‌బీర్ కపూర్ తనకు మంచి స్నేహితుడయ్యాడని, విక్కీ కౌశల్‌తో కలిసి నటించిన 'చావా' షూటింగులో ఎప్పుడూ కష్టమనిపించలేదని తెలిపింది. ఇటీవల విడుదలైన.. 'కుబేర'లో సమీరగా అలరించిన రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా', 'దామా' తదితర చిత్రాల్లో నటిస్తోంది.

## ఊహకందని భారీ కథ అది

మహేశ్,రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబీ-29లో భాగమైన మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ -ఆ సినిమా గురించి మాట్లాడారు. సుకుమారన్ నటించిన 'సర్జమీన్' చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్టుపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "సినిమా కథల ఎంపికలో ముక్కుసూటిగా ఉంటా. స్క్రిప్ట్ నాకు సూటవుతుందో లేదో సగటు సినీ ప్రేమికుడి కోణంనుంచి వందసార్లు చెక్‌చేసుకుంటా. 'సర్జమీన్'కు నోచెప్పడానికి ఒక్క అంశమూ కనిపించలేదు. 2022లో నేను ఈ స్క్రిప్ట్ చదివాను. అప్పటికింకా కాజోల్, ఇబ్రహీం అలీ ప్రాజెక్ట్‌కి రాలేదు. సినిమా తీసేవిషయంలో దర్శకుడికి స్పష్టత ఉందా? లేదా? అనేది కూడా కచ్చితంగా చూస్తా" అన్నారు. 'సర్జమీన్' ఓటీటీ వేదికగా ప్రేక్షకులను అలరించనుంది. జులై 25నుంచి జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఇక.. మహేశ్ బాబు-రాజమౌళిల మూవీ గురించి మాట్లాడుతూ.. "ఊహకందని విధంగా కథను రాజమౌళి తీర్చిదిద్దుతున్నారు. అదొక అద్భుత దృశ్య కావ్యం. రాజమౌళి సర్ ఎంచుకునేకథలన్నీ భారీగాఉంటాయి. ఇది అలాంటిదే. ఎందుకంటే ప్రతిఒక్కరినీ అలరించేలా కథను చెప్పడంలో ఆయన సిద్ధహస్తుడు. ఈ సినిమాను విజువల్ ట్రీట్‌గా తీర్చిదిద్దుతున్నారు" అని పృథ్వీరాజ్ అన్నారు.

## అందుకే.. నేను లేను!

భారీ అంచనాల మధ్య 'వార్ 2' ఆగస్టు 14న హిందీ, తెలుగు, తమిళ్‌లో ఏకకాలంలో రానుంది. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్, కియారా అద్వానీ ప్రధాన పాత్రల్లో నటించారు. 2019లో వచ్చిన 'వార్'కు ఇది సీక్వెల్. ఆ సినిమాలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్, వాణీ కపూర్ నటించారు. అయితే 'వార్ 2'లో టైగర్ ష్రాఫ్, వాణీకపూర్ భాగం కాలేదు. 'వార్ 2'లో లేకపోవడంపై వాణీకపూర్ తాజాగా స్పందించారు. ఈ విషయమై ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ... 'నా తరపున వార్-2 బృందానికి అభినందనలు. నిజానికి నేను కనీసం 'వార్'లోనైనా భాగమైనందుకు ఆనందంగా ఉంది' అన్నారు. 'వార్'లో టైగర్ ష్రాఫ్ పోషించిన పాత్ర చనిపోతుంది. ఈ విషయాన్ని ఆమె కాస్త సరదాగా ప్రస్తావిస్తూ.. 'నేను, డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్, టైగర్ ష్రాఫ్ 'వార్ 2'లో భాగం కాలేదు. టైగర్, నేను 'వార్'లో చనిపోయాం. ఒకవేళ టైగర్ తిరిగి వస్తే, నేనూ వస్తాను' అన్నారు.

మండల మర్డర్స్‌లో వాణీకపూర్ ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్ పాత్ర పోషించారు. దీనికి గోపి పుత్రన్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ చరణ్ దాస్పూర్ పట్టణంలో జరిగే హత్యల చుట్టూ తిరుగుతుంది. ఇందులో సుర్వీన్ చావ్లా, వైభవ్ రాజ్ గుప్తా కీలక పాత్రలు పోషించారు.





### ఓటీటీలోకి ఎంఐ:
## ది ఫైనల్ రెకనింగ్

'మిషన్ ఇంపాసిబుల్' సిరీస్‌లోని 8వ సినిమా'ది ఫైనల్ రెకనింగ్' బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించడం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ ఆగస్టు 19న అమెజాన్ ప్రైమ్,యాపిల్ టీవీల్లో స్ట్రీమింగ్ కానుంది. క్రిస్టోఫర్ మేక్ తెరకెక్కించినచిత్రం ప్రపంచ వ్యాప్తంగా 589మిలియన్ డాలర్లు వసూలు చేసింది. కథాపరంగా చూస్తే.. ప్రపంచాన్ని శాసించే శక్తిగల ఏఐ 'ది ఎంటిటీ'ని నియంత్రించే తాళాలను కొట్టేయడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు. అవి వాళ్లకు చిక్కకుండా ఎంఐ ఏజెంట్ ఈథన్ హంట్ (టామ్ క్రూజ్) అడ్డుపడుతుంటాడు. అయితే, సముద్రగర్భంలో అత్యంత లోతైన ప్రదేశంలో మునిగిపోయిన సెవాస్టోపోల్ సబ్‌మెరైన్‌లో ఎంటిటీ ఒరిజినల్ సోర్స్ కోడ్ ఉంటుంది. దానిని కనిపెట్టి నాశనం చేసి, ప్రపంచాన్ని కాపాడమని అమెరికా అధ్యక్షురాలు ఎరికా స్లోన్ (ఏంజెలా బాసెట్) ఈథన్‌కు వాయిస్ నోట్ పంపుతుంది. ప్రపంచంలో ఉన్న ఏ టెక్నాలజీనైనా నియంత్రించే శక్తిగల ఎంటిటీని నాశనం చేసేందుకు ఈథన్ హంట్ చేసిన సాహసం ఏంటి? కంటికి కనిపించని శత్రువుతో అతడు ఎలాంటి యుద్ధం చేశాడు? అన్నదే చిత్ర కథ.

### ఆ 'బ్యాటరీ'..
## నా ఛాయిస్సే

మలయాళ నటుడు ఫహాద్‌ఫాజిల్ వడివేలుతో కలిసిచేసిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్'తో ఈనెల 25న ఆడియన్స్ ముందుకు వస్తున్నాడు. ప్రమోషన్స్‌లో భాగంగామీడియాతోమాట్లాడిన ఫహాద్.. 'వేట్టయాన్'లో తానుపోషించిన విచిత్ర పాత్రపైనా మాట్లాడారు. 'వేట్టయాన్ దర్శకుడు టిజె జ్ఞానవేల్ నన్ను మరో రోల్‌కు తీసుకోవాలనుకున్నారు. కథ విన్న తర్వాత నేనే ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీపాత్రను ఎంపికచేసుకున్నా. మూవీ షూటింగుకు కొన్నిరోజుల ముందు బ్యాటరీ క్యారెక్టర్‌ను చేస్తాననడంతో... దర్శకుడు పలు మార్పులు చేశారు' అని ఫహాద్ వివరించారు. రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన యాక్షన్‌డ్రామా 'వేట్టయన్' గతేడాది విడుదలైన సంగతి తెలిసిందే. బ్యాటరీగా ఫహాద్ నవ్వులుపంచుతూనే.. కీలక కేసును ముందుకు నడిపిస్తారు.



## ఒక్క పాత్రనుంచి పుట్టిందే ఎల్సీయూ..

కమల్ కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన 'విక్రమ్' బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడం తెలిసిందే. ఈ సినిమాతోనే దర్శకుడు ఎల్సీయు(లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్) పరిచయం చేశారు. తొలుత 'విక్రమ్' కథ కమల్‌కు వినిపించినప్పుడు అసలు ఈఆలోచన లేదన్నారు. రజనీకాంత్ 'కూలీ' ప్రమోషన్స్‌లో భాగంగా ఎల్సీయూ ఆలోచన ఎలా వచ్చిందో తాజాగా పంచుకున్నారు.

"విక్రమ్" మూవీకోసం నేనూ కమల్ సర్ కథా చర్చలు, అగ్రిమెంట్లు పూర్తి చేశాం. కరోనా కారణంగా కొన్నాళ్లు రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఆఫీస్లో ఉన్నా. అప్పటికి 'విక్రమ్' కథను పూర్తిగా లాక్ చేశాం. అందులో ఒక పాత్ర 'ఖైదీ'లో ఇన్‌స్పెక్టర్ బిజోయ్ (నరేన్)ను పోలి ఉంటుంది. ఈ పాత్ర కూడా ఆయనతో చేయించాలని అనుకున్నాం. సరిగ్గా అప్పుడే ఒక ఆలోచన వచ్చింది. అసలు కొత్త పాత్రనుతెచ్చే బదులు 'ఖైదీ'లో నరేన్ సర్ పోషించిన బిజోయ్‌పాత్రనే 'విక్రమ్'లోకి తీసుకొస్తే సరిపోతుంది కదా! ఆ మూవీనుంచి ఈ మూవీలోకి ఇన్‌స్పెక్టర్ పాత్రను క్రాస్ ఓవర్ చేస్తే ఎలా ఉంటుంది? అనిపించింది.ఇదే విషయాన్ని నాఅసిస్టెంట్ డైరెక్టర్ల దగ్గర ప్రస్తావిస్తే భిన్నాభిప్రాయాలు వచ్చాయి. దీంతో ఆ ఒక్క పాత్రే కాదు, అన్ని పాత్రలను క్రాస్ ఓవర్ చేయాలన్న ఆలోచన వచ్చింది. 'ఖైదీ'లో ఉన్నట్టే బిడ్డ తాలూకు ఎమోషన్, డ్రగ్సుకు వ్యతిరేకంగా పోరాటం ఇందులో తీసుకొచ్చా. ఆ దిశగా స్క్రిప్ట్ మార్చి కమల్ సర్ ముందు పెట్టాను. ఆయన ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. పైగా మెచ్చుకున్నారు" అని లోకేశ్ వివరించారు.

### లియో ఫ్లాష్‌బ్యాక్ పెంచితే బాగుండేది..

"కథ డిమాండ్ మేరకు 'కూలీ'లోనూ సరికొత్త ఫ్లాష్‌బ్యాక్ క్రియేట్ చేశాం. నేను చేసిన గత చిత్రాలకు ఇదిభిన్నం.ఈసారి ప్రతివిషయాన్నీ ఛాలెంజింగ్ తీసుకుని చేశా.'కూలీ'మొదలు పెట్టినప్పుడు ఫలానా రోజున విడుదల చేయాలి? అన్న ఒత్తిడి లేకుండా పనిచేశా. విడుదల తేదీ పూర్తిగా నా నిర్ణయానికే వదిలేశారు. దాంతో సినిమా పూర్తి షూటింగ్, ప్యాచ్ వర్క్ అయిన తర్వాతే విడుదల తేదీ ప్రకటించాం. 'లియో' సమయంలోనూ ఫ్లాష్‌బ్యాక్ పెట్టాలా? వద్దా? అన్న సందిగ్ధంలో ఉండిపోయా. విజయ్ సర్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని, కచ్చితంగా ఒక మాస్ సాంగ్ ఉండాలి. అందుకే ఫ్లాష్‌బ్యాక్ పెట్టాల్సి వచ్చింది. కానీ, 18 నిమిషాలకే దాన్ని ముగించాల్సి వచ్చింది. మరో 30 నిమిషాలు పొడిగించి ఉంటే, సినిమా మరింత బాగుండేది. కానీ, థియేటర్లో రన్‌టైం పెరిగిపోతే ప్రేక్షకులు ఒప్పుకోరు" అని 'లియో' వెనుక కథను పంచుకున్నారు లోకేశ్.